


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఆదిలాబాద్ | 07-04-2026 మంగళవారం | సంపుటి : 13 | సంచిక : 322 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal Follow us on

## 9 మంది తమిళ పోలీసులకు మరణ శిక్ష

**సాతన్ కుళం తండ్రి కొడుకుల లాకప్ డెత్ కేసులో విధించిన మదురై కోర్టు, ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కు అదనంగా రూ. 15 లక్షల జరిమానా**



**మదురై, ఏప్రిల్ 6 (వుదయం డెస్క్) :** సాత్తన్‌కుళం తండ్రీకొడుకుల కస్టడీ మరణాల కేసులో, ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌తో సహా దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసు సిబ్బందికి మదురై మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం సోమవారం నాడు మరణశిక్ష విధించింది. మొదటి నిందితుడైన పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కు మరణశిక్షతో పాటు రూ. 15 లక్షల జరిమానా విధిస్తున్నట్టు న్యాయమూర్తి ముత్తుకుమార్ పేర్కొన్నారు. తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో, జూన్ 2020లో పోలీసుల అదుపులో ఉండగా దారుణమైన దెబ్బల దాడికి గురై మరణించిన జయరాజ్, ఆయన కుమారుడు బెన్నిక్స్ ను హత్య చేసినందుకు గాను, ఆ 9 మంది దోషులందరికీ డబుల్ డెత్ పెనాల్టీ విధిస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.

**సాతన్‌కుళం కేసు తీర్పు**

శిక్షను ప్రకటిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి నేరాలు జరగకుండా నిరోధించడానికి ఈ శిక్ష ఒక నిరోధకంగా పనిచేయాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. నేరం తీవ్రత దృష్ట్యా కేవలం యావజ్జీవ కారాగార శిక్ష సరిపోదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘటన సమాజ నైతికతను దెబ్బ తీసిందని పేర్కొంటూ, ఈ తీర్పు సమాజ మనస్సాక్షిని, నైతికతను ప్రతిబింబించాలి, అని న్యాయమూర్తి అన్నారు. 2011లో సుప్రీం కోర్టు మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, ఇలాంటి కస్టడీ మరణాలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది.

మిగతా 2లో

## సిజెఐ ఫోన్ కాల్స్ స్వీకరించలేరా?




మాల్దా ఘటనపై బెంగాల్ ప్రధాన కార్యదర్శిని మందలించిన సుప్రీం కోర్టు

5

# గడీల పాలన రానివ్వ

## బీఆర్ఎస్ సృష్టించిన గందరగోళాన్ని తొలగిస్తున్నాం

- అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల అమలుపై చర్చకు రారు
- 2029 తర్వాత జిల్లాల సరిహద్దులు మారుస్తాం
- ఆదిలాబాద్ లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను నిర్మిస్తాం
- బీఆర్ఎస్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేసింది
- కాళేశ్వరం, కూలేశ్వరం అయింది
- మేం ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తాం
- నాడు భార్యభర్తల ఫోన్లు విని.. ఇప్పుడు మమ్మల్ని రోడ్లపై తిడుతున్నారు
- జూన్ 2లోపు ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభం
- తెలంగాణ అంటే రాజకీయ విలువలకు వేదిక, పరస్పర గౌరవానికి ప్రతీక
- దేశంలోనే గొప్ప ఆలయంగా బాసర నిర్మాణం
- బోథ్, నిర్మల్‌లో మా ఎమ్మెల్యేలు లేరు
- అయినా అభివృద్ధి ఆగడం లేదు : పిప్రి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** అవినీతి, అక్రమాలతో పదేండ్లు రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసిన బీఆర్ఎస్ గడీల, రాక్షస పాలనను మళ్లీ తెలంగాణలో రానిచ్చే ప్రసక్త లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2034 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఆదిలాబాద్ బిడ్డల సాక్షిగా చెప్పినట్టు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేశామన్న ఆయన ఇప్పుడు పిప్రి వేదికగా మళ్లీ ఈ విషయాన్ని చెబుతున్నానని చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో రాబోతుందని జోస్యం చెప్పారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. తొలుత నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని పిప్రిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తమ పాలనలో భార్యభర్తల ఫోన్లు కూడా విన్న బీఆర్ఎస్ నేతలు నేడు నడి రోడ్లపై తమను తిడుతున్నా తాము ఎవరిపై కేసులు పెట్టలేదని సీఎం చెప్పారు. వారి లాగా ఎవరికీ సతాయించడం లేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు.

**ఆంక్షలు సడలగానే జిల్లాల పునర్వ్యవస్థీకరణ**

జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం ఆంక్షలు విధించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

మిగతా 2లో

## బంజారాలకు సముచిత స్థానం

- బంజారా సమాజానికి జాగృతి అధ్యక్షురాలు కవిత హామీ
- బంజారా ప్రముఖులతో భేటీ
- కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై సమాలోచనలు
- బంజారా సమాజం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆరా

2



## రాష్ట్రంలో 10 నుంచి మండే ఎండలు

43 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు



### ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొత్త సౌకర్యం

## ఓపీ రోగులు ఎక్కువగా వచ్చే ఆస్పత్రుల్లో ఏర్పాటు

# హెల్త్ ఏటిఎంలు

### 2 నిమిషాల్లో 132 వైద్య పరీక్షలు

### ఇప్పటికే కోఠి, మలక్ పేట ఏరియా ఆసుపత్రుల్లో ఏర్పాట్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ఎంఎస్) :** వైద్య విధానంలో కీలక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. కేవలం 2 నిమిషాల్లోనే ఏకంగా 132 రకాల వైద్య పరీక్షలను చేయనున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఈ హెల్త్ ఏటీఎంలు సక్సెస్ కావడంతో.. మరిన్ని ఆస్పత్రులకు విస్తరించేందుకు సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఓపీ రోగులు ఎక్కువగా వచ్చే ఆస్పత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకుచ్చేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే టెక్నాలజీతో కూడుకున్న హెల్త్ ఏటీఎంలను.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో తీసుకువచ్చేందుకు ప్రయ త్నాలు చేస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద రెండు ఆస్పత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను అందుబాటులోకి తీసుకురాగా.. ఇవి విజయవంతం కావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రెడీ అవుతోంది.

మిగతా 2లో

## ఇరాన్ నిఘా అధిపతి హతం



**వుదయం డెస్క్, ఏప్రిల్ 6 :** ఒక వైమానికదాడిలో తమ నిఘా విభాగ అధిపతి మజీద్ ఖదేమీ మరణించినట్టు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ప్రకటించింది. ఖదేమి, ఐఆర్‌జిసి నిఘా సంస్థకు, దాని నిఘా రక్షణ విభాగానికీ అధిపతిగా వ్యవహరించారు. అంతకు ముందు జరిగిన ఒక దాడిలో ఆయన మరణించినట్లు ఐఆర్‌జిసి పేర్కొన్నట్టు, 'తస్నిమ్' వార్తా సంస్థ సోమవారం ప్రచురించిన ఒక ప్రకటనలో ధృవీకరించింది.

మిగతా 2లో

### తాత్కాలిక విరమణ కోసం

## హార్ముజ్‌ను తెరువబోము




**వుదయం డెస్క్, ఏప్రిల్ 6 :** కొనసాగుతున్న ఘర్షణలను అంతం చేసే లక్ష్యంతో అమెరికా, ఇరాన్‌లకు రెండు దశల శాంతి ప్రతిపాదన అందింది. తమ షరతులకు అంగీకరించి హార్ముజ్‌ను తక్షణం తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన ఒక రోజు తర్వాత ఈ ప్రతిపాదన వచ్చింది.

మిగతా 2లో

# నిజాలు తెలుసుకోండి

## కేరళలో మీ ప్రస్థానం 70 ఏండ్లు తెలంగాణలో మా పాలన 28 నెలలే

- మీరు ఉటంకించిన గణాంకాలన్నీ బీఆర్ఎస్ పాలనలోనివి
- మా పాలనలో జీఎస్‌డీపీలో 10.1శాతం వృద్ధి
- దక్షిణాదిలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణది
- 28 నెలల్లోనే 67,763 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- కేరళ సీఎం పినరయి విజయన్ కు రేవంత్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** 70 ఏళ్ల కేరళ ప్రస్థానాన్ని తెలంగాణలో 28 నెలల కాంగ్రెస్ పాలనతో పోల్చడం తగదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో తాము అధికారంలో వచ్చి కేవలం 28 నెలలే అయిందన్న ఆయన కేరళలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధికారంలో వచ్చి 120 నెలలు అయిందనే విషయాన్ని గుర్తుకు గమనించాలని సూచించారు. తనపై కేరళ సీఎం పినరయి విజయన్ చేసిన ట్వీట్లకు కౌంటర్‌గా రేవంత్ రెడ్డి సోమవారం ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. కేరళ అభివృద్ధి మోడల్‌లోని లోపాలను ఎత్తిచూపుతూనే, తెలంగాణలో గత 28 నెలల్లో సాధించిన ప్రగతిని ఆ లేఖలో వివరించారు. పినరయి విజయన్ ఉటంకించిన గణాంకాలన్నీ 2023–24 నాటివని, అవి తెలంగాణలో గత ప్రభుత్వ పాలన చివరి దశకు సంబంధించినవని పేర్కొన్నారు. తెలంగాణ జీఎస్‌డీపీ 10.1శాతం వృద్ధి రేటుతో జాతీయ సగటు (9.9శాతం) కంటే ఎక్కువగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాదిలోనే అత్యధిక తలసరి ఆదాయం (రూ.3.79 లక్షలు) కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

మిగతా 2లో

## తేడాలు లేని సమాజం

### అదే మా ధ్యేయం : డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ఎంఎస్) :** అంతరాలు లేని సమాజం నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అందుకే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయనీ కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం, సీఎం మొదలు యావత్ క్యాబినెట్ తాము పాలకులం కాకుండా సేవకులుగా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన ప్రభుత్వంలో ఎవరికీ లేదన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 99శాతం హామీలు అమలు చేశామని చెప్పారు.

మిగతా 2లో

## త్వరలోనే తులం బంగారం

- రాష్ట్రంలో 99శాతం ఎన్నికల హామీల అమలు
- హామీలన్నీ అమలు చేశాకే ఎన్నికలకు వెళ్తాం

మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి, తులం బంగారం పథకాన్నిత్వరలోనే అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలు అమలవుతున్నాయని చెప్పారు. మిగతావి కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు వివరించారు. సోమవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నామన్నారు. తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపు హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఆ తర్వాతే ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు లేవని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కావాలనే ఆ నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు ప్రజలను ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు బాగా తెలుసన్నారు. తాము చాలా ప్రాక్టికల్‌గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలు అమలు చేస్తామని చెప్పారు. కొంచెం ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలు వంద శాతం నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

**సీఎంతో మంత్రులకు విభేధాలు లేవు**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం ఐక్యంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కు సీనియర్ మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంలో వాస్తవం లేదని వివరణ ఇచ్చారు. సీఎం కెప్టెన్‌గా ముందుకు వెళ్తున్నారన్నారు.

మిగతా 2లో

# గడీల పాలన రానివ్వ

**మొదటి పేజీ తరువాయి..**

కేంద్రం ఆ ఆంక్షలు ఎత్తివేయగానే.. ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లాలు, మండలాల హద్దులు మారుస్తామని వెల్లడించారు. 2027 మార్చి 31 వరకు వీటిలో మార్పులు అవకాశం లేదన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఓ జ్యుడిషియల్ కమిషన్ వేసి బోథ్ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలనే డిమాండ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

**బీఆర్ఎస్ అప్పులు ఒక్కొక్కటిగా తీరుస్తున్నాం..**

పదేళ్ల బీఆర్ఎస్ సృష్టించిన గందరగోళం, అప్పులను ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని సీఎం వెల్లడించారు. కొందరు మాయగాళ్లు మారీచుల రూపంలో వస్తున్నారని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి చెప్పారు. నిన్న మొన్న కొడంగల్, మహేశ్వరం వెళ్లిన హరీశ్ రావు... అక్కడ మార్కెట్ యార్డు కట్టలేదని మాట్లాడారని మండిపడ్డారు. రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న మీరు ఎందుకు కట్టలేదో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల మీరు వెలగబెట్టలేని ఎన్నో గొప్ప పనులు మా ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. అడ్డుపడటానికి ఊరూరా తిరగడం కాదు... కొంత ఓపిక ఉండాలి.. సంయమనం పాటించాలని హితవు పలికారు. ఎంతసేపూ వారి ఆలోచన లొల్లి పెట్టాలి యాగీ చేయాలనే ఉంటుందని విమర్శించారు. మీ బాగోతం ప్రజలు చూశారు.. మళ్లీ గడీల పాలన కావాలని ఎవరూ కోరుకోరన్నారు. పదేళ్లు మీరు చేయలేని పనులు చేస్తుంటే కొంచెం ఆగకుండా విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో మాట్లాడుదామంటే రారు. ఎంతసేపటికి లొల్లి పెట్టి యాగీ చేయడమే బీఆర్ఎస్ పని అని దుయ్యబట్టారు. ప్రజలను మభ్యపెట్టడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్ సంగతేంటో చూశారని పదేళ్ల అధికారంలో ఉండగా ప్రజలను ఎంత ఇబ్బంది పెట్టారో ప్రజలు మాటలు మర్చిపోలేదన్నారు.

**అదిలాబాద్ లో గోదారి పారిస్తాం..**

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ కు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సర్వేలు చేయిస్తున్నారన్న సీఎం.. దానికి సంబంధించిన అంచనాలు సిద్ధం అవుతున్నాయన్నారు.
జూన్ 2లోపు ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేస్తామని సీఎం చెప్పారు. స్థానిక నాయకులు కొత్త ఎయిర్‌పోర్టు కావాలని అడిగారని చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై ప్రధాని మోదీ, మంత్రులు రామ్మోహన్ నాయుడు, రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడినట్టు సీఎం తెలిపారు. త్వరలోనే వీలైతే జూన్ 2 తేదీ లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి శిలాఫలకం వేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఎయిర్‌పోర్టుతో పాటు ఆదిలాబాద్ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని సీఎం హామీ ఇచ్చారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్‌కు మంజూరు చేసి ఇక్కడి ఆదివాసీలకు ఉపాధి మార్గాలు చూపిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. దానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని వివరించారు. ఆదిలాబాద్‌కు కొత్త యూనివర్సిటీ ఇస్తామన్న సీఎం.. త్వరలోనే దాని ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులని కొనియాడారు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదన్న ఆయన ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం తమది కాదన్నారు. గతంలో సీఎం వస్తుంటే.. ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా.. అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచామన్న సీఎం.. బీఆర్ఎస్, భాజపా నాయకులు మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదన్నారు.
బోథ్, నిర్మల్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకున్నా ఆయా సెగ్మెంట్లలో అభివృద్ధి మాత్రం ఆగడం లేదని సీఎం అన్నారు. తమ పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని తాము అనడం లేదన్నారు. పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మా ఎమ్మెల్యేలు లేకపోయినా.. ఆదిలాబాద్ జిల్లాలో రూ. వందల కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల వరకే తాము రాజకీయాలు చేస్తామన్న ఆయన ఆ తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెడతామన్నారు. ఆదిలాబాద్ లో అపారమైన ఖనిజ సంపద ఉందనీ అయినా ఈ ప్రాంతానికి ఇప్పటికీ విద్య, వైద్యం అందకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన పాదయాత్రను పిప్రి నుంచే మొదలుపెట్టారని రేవంత్ రెడ్డి చెప్పారు. అంతకు ముందు నిర్మల్ జిల్లా బాసరలో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటించారు. కుటుంబంతో కలిసి శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ మనవడు రియాన్ష్ కు ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. సరస్వతి దేవాలయ విస్తరణ పనులకు అధికారులు రూ.225 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు.

**ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో సీఎం శంకుస్థాపనలు**

బోథ్ నియోజకవర్గం అడేగామా గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం : రూ. 200 కోట్లు)

బోథ్ మండలం పొచ్చెర గ్రామంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన (అంచానా వ్యయం : రూ. 45.15 కోట్లు)

శ్రీ నాగోబా దేవస్థానం అభివృద్ధి & సుందరీకరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ. 20.10 కోట్లు)

ఆదిలాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు) భవనానికి ప్రారంభోత్సవం (అంచనా వ్యయం : రూ. 20 కోట్లు)

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం (అంచనా వ్యయం : రూ 13.46 కోట్లు)

ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ లో ఐటీడీఏ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన (రూ 15.00 కోట్లు)

బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ రోడ్డు నుండి డెడ్రా గ్రామం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 30.00 కోట్లు)

ఆదిలాబాద్ నియోజకవర్గం జైనథ్ లో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యా పాఠశాల (బాలురు) భవనానికి ప్రారంభోత్సవం (అంచనా వ్యయం: రూ 20.00 కోట్లు)

ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 38 వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 30 కోట్లు)

బోథ్ నియోజకవర్గం ధన్నూర్, కుప్టి, కుచ్లాపూర్ లలో (3) 33/11KV విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 8.99 కోట్లు)

బోథ్ నియోజకవర్గంలో పిప్రి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 50.70 కోట్లు)

బోథ్ నియోజకవర్గంలో తేజాపూర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన (రూ 44.64 కోట్లు)

ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి మండలంలో ముత్నూర్ చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ (త్రివేణి సంగం) పథకానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 65.85 కోట్లు)

ఆదిలాబాద్ నియోజకవర్గంలో లాండసాంగి పంప్ హౌస్ దగ్గర చెక్ డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 6.435 కోట్లు)

ఖానాపూర్ నియోజకవర్గం సిరికొండ మండలంలో చిక్ మన్ వాగు ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 31.52 కోట్లు)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం అమ్మనమడుగు వాగు ప్రాజెక్ట్ రిపేర్ పనులకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 11.76 కోట్లు) నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 200 కోట్లు.

# హెల్త్ ఏటీఎంలు

**మొదటి పేజీ తరువాయి..**

**పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్ :** ఔట్ పేషెంట్లు అధికంగా ఉండే ఆస్పత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను తీసుకురావాలని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. హెల్త్ ఏటీఎంలుగా పిలుస్తున్న ఈ ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్టింగ్ మెషీన్లను త్వరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి, మలక్‌పేట ఏరియా ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసి పరీక్షించారు. ఇవి పూర్తిగా సక్సెస్ కావడంతో మరిన్ని ఆస్పత్రులకు విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. రోగ నిర్ధారణలో ఈ హెల్త్ ఏటీఎంలు కచ్చితత్వాన్ని చూపిస్తుండటంతో ఆశాభావం వ్యక్తం అవుతోంది. ఈ హెల్త్ ఏటీఎంలలో టెస్టులు చేయించుకున్న రోగుల నమూనాలను.. టీ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపించారు. ఇక ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లలో కూడా మెడికల్ టెస్టులు నిర్వహించారు. హెల్త్ ఏటీఎంలలో వచ్చిన ఫలితాలు.. ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లలోనూ రావడంతో.. ఈ హెల్త్ ఏటీఎంల పనితీరు బాగుందని అధికారులు చెబుతున్నారు. దీంతో రాష్ట్రంలోని మరిన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించి.. ఒక రిపోర్టును అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు.

**ఇక్కడే ప్రధానం...**

పేషెంట్ల రద్దీ అధికంగా ఉంటే ఆస్పత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు వేగంగా ఆరోగ్య సేవలు అందించవచ్చని చెబుతున్నారు. నిమిషాల వ్యవధిలోనే ఈ హెల్త్ ఏటీఎంలు 132 రకాల మెడికల్ టెస్టులను ఆటోమేటిక్‌గా చేస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. డాక్టర్‌తో సంబంధం లేకుండా అన్ని ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను పూర్తి చేయనున్నాయి. అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ మెడికల్ పరికాలతో పనిచేసే ఈ హెల్త్ ఏటీఎంలు.. రోగుల శరీరాన్ని స్కాన్ చేసి.. బీపీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు.. బరువు, ఎత్తు, శరీర ఉష్ణోగ్రత వంటి వాటిని వేగంగా కొలిచేందుకు ఉపయోగపడతాయి. మరోవైపు.. మలేరియా, డెంగ్యూ, యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్, హెచ్‌బీడీ వంటి ర్యాపిడ్ టెస్టులు వేగంగా చేస్తాయి. ఇక రోగుల డిజిటల్ హెల్త్ రికార్డ్‌ను కూడా తయారు చేసి భద్రపరుస్తుంది. ఇక మెడికల్ టెస్టులు పూర్తైన తర్వాత దీని ద్వారానే డాక్టర్‌తో మాట్లాడుకోవచ్చు. ఒక ప్రైవేట్ సంస్థ ఈ హెల్త్ ఏటీఎం మెషీన్లను డెవలప్ చేయగా.. 2 నెలల పాటు పరీక్షించారు. ఈ హెల్త్ ఏటీఎంలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల కోసం వేచి చూసే పని లేకుండా వేగంగా రోగులకు సేవలు అందనున్నాయి.

# తేడాలు లేని సమాజం మా ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి..**

సోమవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. పిప్రిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఆలోచన తనది కాదన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అధికారుల ద్వారా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 'పిప్పిరి నుంచి ఖమ్మం వరకు మీరు నడుస్తూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు. ప్రజలు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు వాటిని వెంటనే సాంక్షన్ చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది, పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మీరు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి నిజం చేద్దాం, అదే నిజమైన ప్రజా పాలనాని రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఈ భారీ బహిరంగ సభకు సీఎంయే కారణం' అని భట్టి పేర్కొన్నారు. మండుటెండల్లో ఆనాడు నాతో నడిచి పాదయాత్రను విజయవంతం చేసిన స్థానిక ప్రజలందరికీ భట్టి కృతజ్ఞతలు తెలిపారు. అందుకే నేడు రూ. 1,238 కోట్ల విలువైన పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక రాజకీయ సభ కాదు ఆనాడు నేను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధమనీ.. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శంకుస్థాపన చేసుకునే కార్యక్రమం అన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో తాను పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇల్లు లేదనీ దానికి తాము పదేండ్లుగా గోడు వెళ్ళబోసుకుంటున్నామని అనేకమంది ఆవేదన వ్యక్తం చేశారని భట్టి గుర్తు చేశారు. ఓవైపు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి సీఎల్పీ నేతగా తాను పాదయాత్ర చేశామనీ ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించామన్నారు. ఒక్కో ఇంటిని రూ. 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది అని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణం ఉందన్న భట్టి.. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేశారన్నారు. ఒక్కో పాఠశాలను రూ. 200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు వివరించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ తరహా పాఠశాలలు లేవన్న ఆయన అన్ని వర్గాల పిల్లలను ఒకే దగ్గర చదివిస్తూ వసుధైక కుటుంబం గా రాష్ట్రం ఎదగాలన్నదే సీఎం ఆలోచన అన్నారు. ఈరోజు ఒక్కరోజే మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాదు కొత్తగా అనేక పథకాలు అమలు చేస్తుంటే ఇతర రాష్ట్రాల నుంచి ఫోన్లు చేసి మీ రాష్ట్రంలో ఎన్ని పథకాలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యపోతూ అడుగుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటి పెద్ద కు అనుకోని ప్రమాదం జరిగితే భరోసాగా నిలవాలన్న ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

# బంజారాలకు సముచిత స్థానం

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** ఈ నెల 25న తాము స్థాపించబోయే కొత్త పార్టీలో బంజారా సమాజానికి సముచిత గౌరవం, రాజకీయ అవకాశాలు కల్పిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. కొత్త పార్టీ విధివిధానాల రూపకల్పనలో బంజారా మేధావులు, ప్రముఖులు తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే బంజారా యువతకు, నాయకులకు తమ పార్టీ సాదర స్వాగతం పలుకుతుందన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్‌తో సమావేశం అయ్యారు. హైదరాబాద్ లోని ఆయన నివాసానికి వెళ్లి, డీటీ నాయక్ తో పాటు పలువురు బంజారా సామాజికవర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు. ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో, బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కూడా ఎప్పుడు మంత్రివర్గంలో బంజారాలకు



ప్రాతినిధ్యం లేకుండా లేదన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించలేదని మండిపడ్డారు.
ఈ సమావేశంలో బంజారా ప్రముఖులు, ట్రైబల్ వెల్ఫేర్ మాజీ కమిషనర్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి లక్ష్మణ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్, బస్కీ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి హరి నాయక్, ట్రైబల్ ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షుడు నారాయణ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మీడియా సెక్రటరీ భీముడు నాయక్, ఎలక్ట్రిసిటీ డీఈఈ బాలాజీ నాయక్, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, జాగృతి నాయకులు మోహన్ నాయక్, కళ్యాణ్ నాయక్, సక్రు నాయక్, రవి రాథోడ్, శివ నాయక్, రాంజీ నాయక్, మహేందర్ నాయక్, మానుకోట కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు.

# కల్తీ కట్టడి అనివార్యం

**ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :** కల్తీ ఆహారాన్ని కట్టడి చేయడం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరూ ఆహ్వాన కలిగి ఉండాలని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం బల్కంపేట లోని నేచర్ క్యూర్ హాస్పిటల్ లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "ఈట్ రైట్ మేళా" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో బయట ఆహారంపై ఆధారపడటం పెరిగిన నేపథ్యంలో కల్తీ ఆహారం సమస్యను కట్టడి చేయడం అవసరమన్నారు. కల్తీ ఆహారం దీర్ఘకాలంలో కిడ్నీ, కేన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.40 లక్షల ఫుడ్ సంస్థలపై పర్యవేక్షణ కొనసాగుతోందన్న ఆయన ఇప్పటివరకు వేల సంఖ్యలో తనిఖీలు, నమూనాల సేకరణ చేపట్టినట్లు వివరించారు. ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ విస్తరణ, సిబ్బంది పెంపు, కఠిన చర్యల ద్వారా ఆహార భద్రతను బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ఇంటి ఆహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. "ఈట్ రైట్" ప్రచారం ద్వారా పాఠశాలలు, విద్యా సంస్థలు, సమాజంలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఆహార నాణ్యతపై వినియోగదారుల్లో సందేహాలు పెరుగుతున్న నేపథ్యంలో, సులభ పద్ధతుల ద్వారా ఇంటి వద్దనే ఆహార నాణ్యతను పరీక్షించుకునే మార్గాలను ఫుడ్ సేఫ్టీ విభాగం పరిచయం చేస్తోందన్నారు. రాష్ట్రంలో 1.40 లక్షల ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు నియంత్రణ పరిధిలో




ఉన్నారని, వేల సంఖ్యలో తనిఖీలు, నమూనాల సేకరణ ద్వారా నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వినియోగదారుల అవగాహన పెంపు ద్వారా సురక్షిత ఆహారం అందరికీ అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆరోగ్య శాఖ క్రిస్టినా చోంగ్తు, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ప్రియాంక అల, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ డా. రవీంద్ర, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర, తెలంగాణ వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ డా. అజయ్, ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ డా. శ్రీలీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వెంకటి పాల్గొన్నారు.

# నిజాలు తెలుసుకోండి

**మొదటి పేజీ తరువాయి..**

కేరళలో యువత ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారని, అక్కడ పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కేవలం 28 నెలల్లోనే 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా మార్చామని తెలిపారు.

**అవినీతి ఆరోపణలు, బీజేపీతో సంబంధం..**

కేరళలో జరిగిన 'గోల్డ్ స్మగ్లింగ్' కేసును, శబరిమల ఆలయ బంగారం తాపడం విషయంలో జరిగిన అక్రమాలను రేవంత్ రెడ్డి తాను రాసిన లేఖలో ప్రస్తావించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని వేధిస్తోందని ఆరోపించారు. కానీ కేరళ సీఎం కార్యాలయంపై వస్తున్న ఆరోపణల విషయంలో సీబీఐ ఎందుకు మౌనంగా ఉందో ప్రజలకే వదిలేస్తున్నానని వ్యాఖ్యానించారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన 'నరసింహం' సినిమాలోని ప్రసిద్ధ డైలాగ్ "నీ పో మోనే విజయన్" (నువ్వు వెళ్లు బాబు విజయన్) అని ఉటంకిస్తూ కేరళ సీఎంకు సెటైర్ వేశారు. ఈ నె 7న తిరువనంతపురం వచ్చి నేరుగా గణాంకాలతో చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధిని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని రేవంత్ రెడ్డి ఈ లేఖ ద్వారా హితవు పలికారు.

# 9 మంది తమిళ పోలీసులకు మరణశిక్ష

**మొదటి పేజీ తరువాయి..**



అందువల్ల, గరిష్ఠ శిక్ష విధించడమే ఉత్తమమైన మార్గం. వారిని ఎవరు ఎక్కువగా కొట్టారో తేడా చెప్పడం సాధ్యం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఈ కేసు అత్యంత అరుదైన కోవలోకి వస్తుందని న్యాయమూర్తి అన్నారు. నిరాయుధులుగా ఉన్న తండ్రి, కుమారుడిని రాత్రంతా దారుణంగా హింసించడం అన్న అంశాన్ని అత్యంత అరుదైన విషయంగా జడ్జి ముత్తుకుమారన్ వర్గీకరించారు. నిందితులు విద్యావంతులైన అధికారులని, ఇది సాధారణమైన నేరం కానందున, కేవలం యావజ్జీవం విధిస్తే, అది పోలీసు విభాగంలో భయాన్ని ఏర్పరచదని న్యాయమూర్తి అన్నారు. దోషులకు ఎటువంటి దయా చూపరాదని, వారికి గరిష్ఠ శిక్ష విధించాల్సిందేనని తమిళనాడు ప్రభుత్వం ఇంతకుముందే గట్టిగా నొక్కిచెప్పింది

# తాత్కాలిక విరమణ కోసం

**మొదటి పేజీ తరువాయి..**
**హార్ముజ్‌ను తెరువబోము...**

అయితే, తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కింద హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవబోమని తెహ్రాన్ సంకేతాలు ఇచ్చిందని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదన చట్రం రెండు అంచెల విధానాన్ని ప్రతిపాదిస్తోందని, ఇందులో భాగంగా తక్షణమే కాల్పుల విరమణ జరిపి, ఆ తర్వాత సమగ్ర ఒప్పందం కోసం చర్చలు జరపాలని, ఈ చర్చల గురించి తెలిసిన వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీతో రాత్రంతా సంప్రదింపులు జరిపినట్లు ఆ నివేదిక పేర్కొంది.

**హార్ముజ్ షరతును తిరస్కరించిన ఇరాన్...**

చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఏ తాత్కాలిక కాల్పుల విరమణలోనైనా హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలన్న షరతును ఇరాన్ తోసిపుచ్చింది. ఈ ప్రతిపాదనను సమీక్షిస్తున్నప్పుడు తెహ్రాన్ గడువులను అంగీకరించదని, విస్తృత హామీలు లేకుండా స్వల్పకాలిక ఏర్పాట్లకు అంగీకరించదానికి విముఖతను సూచిస్తూ ఒక సీనియర్ ఇరాన్ అధికారి రాయిటర్స్‌కు తెలిపారు.

**అమెరికా-ఇరాన్‌ల 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన..**

ఈ సంఘర్షణకు శాశ్వత ముగింపు పలికే దిశగా సాగే ఒక విస్తృతమైన, రెండు దశల ఒప్పందంలో భాగంగా, అమెరికా, ఇరాన్, ప్రాంతీయ మధ్యవర్తులు 45 రోజుల కాల్పుల విరమణను పరిశీలిస్తున్నారని ఆక్సియోస్ ఇంతకుముందు పేర్కొంది. అయితే, కీలకమైన షరతుల విషయంలో, ముఖ్యంగా సముద్ర మార్గాల వినియోగం, భద్రతా హామీలకు సంబంధించి అనిశ్చితి ఇంకా కొనసాగుతోంది.

**ఘర్షణ తీవ్రమవుతున్న తరుణంలో కొత్త హెచ్చరిక జారీ చేసిన ట్రంప్...**

ట్రూత్ సోషల్‌లో ఒక తీవ్రమైన పోస్ట్‌లో, మంగళవారం నాటికి తెహ్రాన్ ఒప్పందానికి రాకపోయినా, జలసంధిని తిరిగి తెరవకపోయినా, ఇరాన్ ఇంధన, రవాణా మౌలిక సదుపాయాలపై మరిన్ని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సైనిక చర్యలు ప్రారంభించిన ఐదు వారాలకు పైగా గడిచిన తర్వాత, సోమవారం ఆ ప్రాంతమంతటా కొత్తగా వైమానిక దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ సంఘర్షణ వేలాది మంది మరణాలకు, అలాగే ప్రపంచ చమురు ధరల పెరుగుదలతో సహా గణనీయమైన ఆర్థిక అంతరాయానికి దారితీసింది. దీనికి ప్రతిస్పందనగా, ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో దాదాపు ఐదవ వంతుకు కీలక మార్గమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ సమర్థవంతంగా మూసివేసింది. అలాగే ఇజ్రాయెల్, అమెరికా సైనిక స్థావరాలు, గల్ఫ్ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు ప్రారంభించింది.

**త్వరలోనే తులం బంగారం...**

మంత్రివర్గమంతా రేవంత్ రెడ్డితో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. తాము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే అది తట్టుకోలేక ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.. ఇది సరైంది కాదని శ్రీధర్ బాబు హితవు పలికారు.

# ఇరాన్ నిఘా అధిపతి హతం

**మొదటి పేజీ తరువాయి..**

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నిఘా సంస్థకు శక్తివంతమైన, విద్యావంతుడైన అధిపతి, మేజర్ జనరల్ మజీద్ ఖదేమీ, సోమవారం తెల్లవారుజామున అమెరికన్-జియోనిస్ట్ శత్రువు జరిపిన నేరపూరిత ఉగ్రవాద దాడిలో అమరులయ్యారు, అని ఐఆర్‌జిసి తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది.

**మజీద్ ఖదేమి ఎవరు..?**

తనకు ముందున్న అధిపతి మహమ్మద్ కజేమి ఇజ్రాయెల్ దాడిలో మరణించిన తర్వాత, జూన్ 2025లో బ్రిగేడియర్ జనరల్ మజీద్ ఖదేమిని తన నిఘా విభాగపు కొత్త అధిపతిగా ఐఆర్‌జిసి నియమించింది. ఖదేమి గతంలో రక్షణ మంత్రిత్వ శాఖలోని నిఘా రక్షణ సంస్థకు అధిపతిగా వ్యవహరించారు. ఆయన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నిఘా రక్షణ సంస్థ



చైర్మన్‌గా కూడా సేవలందించారు. అలీ లారిజాని, ఇస్మాయిల్ ఖతీబ్, మహమ్మద్ పాక్‌పూర్, ఘోలమ్రేజా సోలేమాని, అజీజ్ నాసిర్‌జాదే వంటి అగ్రశ్రేణి అధికారుల మరణాల వార్తల తర్వాత, ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలో మరణించిన తాజా సీనియర్ ఇరాన్ ప్రముఖుడు ఖదేమి. దివంగత సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తబా ఖమేనీ, రాబోయే కాలంలో ఒక సంభావ్య లక్ష్యంగా మారవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ కూడా సంకేతాలు ఇచ్చాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నిఘా సంస్థకు శక్తివంతమైన, విద్యావంతుడైన అధిపతి, మేజర్ జనరల్ మజీద్ ఖదేమీ, ఈరోజు తెల్లవారుజామున అమెరికన్-జియోనిస్ట్ శత్రువు జరిపిన నేరపూరిత ఉగ్రవాద దాడిలో అమరులయ్యారు, అని ఐఆర్‌జిసి తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది.

**మజీద్ ఖదేమి ఎవరు..?**

తనకు ముందున్న అధిపతి మహమ్మద్ కజేమి ఇజ్రాయెల్ దాడిలో మరణించిన తర్వాత, జూన్ 2025లో బ్రిగేడియర్ జనరల్ మజీద్ ఖదేమిని తన నిఘా విభాగపు కొత్త అధిపతిగా ఐఆర్‌జిసి నియమించింది. ఖదేమి గతంలో రక్షణ మంత్రిత్వ శాఖలోని నిఘా రక్షణ సంస్థకు అధిపతిగా వ్యవహరించారు. ఆయన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నిఘా రక్షణ సంస్థ చైర్మన్‌గా కూడా సేవలందించారు. అలీ లారిజాని, ఇస్మాయిల్ ఖతీబ్, మహమ్మద్ పాక్‌పూర్, ఘోలమ్రేజా సోలేమాని, అజీజ్ నాసిర్‌జాదే వంటి అగ్రశ్రేణి అధికారుల మరణాల వార్తల తర్వాత, ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలో మరణించిన తాజా సీనియర్ ఇరాన్ ప్రముఖుడు ఖదేమి. దివంగత సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తబా ఖమేనీ, రాబోయే కాలంలో ఒక సంభావ్య లక్ష్యంగా మారవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ కూడా సంకేతాలు ఇచ్చాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నిఘా సంస్థకు శక్తివంతమైన, విద్యావంతుడైన అధిపతి, మేజర్ జనరల్ మజీద్ ఖదేమీ, ఈరోజు తెల్లవారుజామున అమెరికన్-జియోనిస్ట్ శత్రువు జరిపిన నేరపూరిత ఉగ్రవాద దాడిలో అమరులయ్యారు, అని ఐఆర్‌జిసి తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది.

**మజీద్ ఖదేమి ఎవరు..?**

తనకు ముందున్న అధిపతి మహమ్మద్ కజేమి ఇజ్రాయెల్ దాడిలో మరణించిన తర్వాత, జూన్ 2025లో బ్రిగేడియర్ జనరల్ మజీద్ ఖదేమిని తన నిఘా విభాగపు కొత్త అధిపతిగా ఐఆర్‌జిసి నియమించింది. ఖదేమి గతంలో రక్షణ మంత్రిత్వ శాఖలోని నిఘా రక్షణ సంస్థకు అధిపతిగా వ్యవహరించారు.
ఆయన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నిఘా రక్షణ సంస్థ చైర్మన్‌గా కూడా సేవలందించారు. అలీ లారిజాని, ఇస్మాయిల్ ఖతీబ్, మహమ్మద్ పాక్‌పూర్, ఘోలమ్రేజా సోలేమాని, అజీజ్ నాసిర్‌జాదే వంటి అగ్రశ్రేణి అధికారుల మరణాల వార్తల తర్వాత, ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలో మరణించిన తాజా సీనియర్ ఇరాన్ ప్రముఖుడు ఖదేమి. దివంగత సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తబా ఖమేనీ, రాబోయే కాలంలో ఒక సంభావ్య లక్ష్యంగా మారవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ కూడా సంకేతాలు ఇచ్చాయి.



# గ్రేటర్ హైదరాబాద్



## వ్యవసాయానికి నూతన శక్తి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్, ఏప్రిల్ 06 (వుదయం):** జిల్లేడు చౌదరిగూడ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడకంటి వెంకటేష్ ఇటీవల కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ వాహనాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాక్టర్‌కు పూజలు నిర్వహించి, వాహనం రైతుకు మరింత అభివృద్ధి, సిరిసంపదలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, మాజీ సర్పంచ్ రాజరామేశ్వర్ రెడ్డి, నాయకులు కుమార్ గౌడ్, అశోక్ యాదవ్, జిల్లేడు గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని వెంకటేష్‌కు అభినందనలు తెలిపారు. రైతులు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించవచ్చని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ సూచన మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్ 273 నిజాంపేట్ డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. 273 నిజాంపేట్ డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ రోడ్ పనులు, ఎస్ ఎల్ జి హాస్పిటల్ రోడ్, రాజీవ్ గాంధీ నగర్ కాలనీ డ్రైనేజీ పనులు, ఎస్ఎన్డిపి నాలా పనులు, ఆచార్య కుంట, ఎల్లంబై కుంట అభివృద్ధి పనులు, స్ట్రీట్ లైట్స్ శానిటేషన్ పనులు గురించి చర్చించారు. ఈ విషయం గురించి జోనల్ కమిషనర్ వెంటనే అధికారులుతో మాట్లాడి సానుకూలంగా స్పందించారని నిజాంపేట్ డివిజన్ లో ఉన్న పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి ప్రదీప్, డివిజన్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## అర్జీలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

- కలెక్టరేట్‌లో 216 దరఖాస్తుల స్వీకరణ
- వారంలోగా నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశం
- మరణించిన ఐకెపి ఉద్యోగి కుటుంబానికి రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం



**సిద్దిపేట, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :** ప్రజల సమస్యల పరిష్కార వేదికైన 'ప్రజావాణి'కి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. "ఈరోజు మొత్తం 216 దరఖాస్తులు అందాయి. వీటిని ఆయా విభాగాలకు బదిలీ చేశాం. అధికారులు వారం రోజుల్లోగా ఈ సమస్యలను పరిష్కరించి, పూర్తి నివేదికలను అందజేయాలి," అని ఆమె స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో జాప్యం వహించరాదని అధికారులను హెచ్చరించారు.

ప్రజావాణి ప్రారంభానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఆయా శాఖలకు కేటాయించిన వారాల్లో నిర్దేశిత కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఐదు నెలల క్రితం మరణించిన కోహెడ మండలం, చెంచల్ చెరువుపల్లికి చెందిన ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ అండగా నిలిచారు. శ్రీనిధి ద్వారా మంజూరైన రూ. 1,50,000/ (అక్షరాలా లక్షా యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ**

**పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రెడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## మల్లాయిపల్లిలో స్వపరిపాలన దినోత్సవం

**దుబ్బాక, ఏప్రిల్ 06 వుదయం:** దుబ్బాక మున్సిపాలిటీ మల్లాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. రాములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జె.ప్రభుదాస్ హాజరై మాట్లాడారు. స్వపరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్స్ లత పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు మరియు ఎంఆర్సి సిబ్బంది, స్వామి, పాఠశాల విద్యార్థులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకు 'ఉత్తమ వైద్యురాలు' పురస్కారం

**ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో ప్రసవాలు చేసినందుకు గుర్తింపు**



**గజ్వేల్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :** వైద్య ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న గజ్వేల్ జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు (మెడికల్ సూపరింటెండెంట్) డాక్టర్ అన్నపూర్ణకు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక 'ఉత్తమ గైనకాలజిస్ట్' (స్త్రీ ప్రసూతి వైద్యురాలు) మరియు 'ఉత్తమ జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు' పురస్కారాలకు ఆమె ఎంపికయ్యారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో అత్యధిక ప్రసవాలు నిర్వహించి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె చూపిన ప్రతిభను ప్రభుత్వం గుర్తించింది. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పిస్తూ, రోగుల నమ్మకాన్ని చూరగొన్నందుకు ఈ అవార్డును ఖరారు చేశారు.

**తేదీ:** ఏప్రిల్ 07, 2026 (మంగళవారం)
**వేదిక:** రవీంద్రభారతి, హైదరాబాద్.
**ప్రధానం:** గౌరవనీయ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. డాక్టర్ అన్నపూర్ణ ఈ పురస్కారంపై డాక్టర్ అన్నపూర్ణ హర్షం వ్యక్తం చేస్తూ.. "ఈ గౌరవం దక్కడం వల్ల నాపై బాధ్యత మరింత పెరిగింది. ఇది కేవలం నా ఒక్కరి కృషి కాదు, గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న తోటి వైద్యులు, నర్సులు మరియు సిబ్బంది అందరి సమిష్టి కృషి. మా బృందం సహకారం వల్లే ఈ గుర్తింపు లభించింది" అని పేర్కొన్నారు. వైద్య సేవల్లో గజ్వేల్ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపిన డాక్టర్ అన్నపూర్ణకు స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం భేటీ



**సంగారెడ్డి, ఏప్రిల్ 06 వుదయం :** సంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఈ రోజు జిల్లా న్యాయమూర్తి, ప్రథమ అదనపు జిల్లా న్యాయమూర్తి, పోక్సో కోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ న్యాయవాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి మరియు న్యాయ సేవల నాణ్యతను మెరుగుపర్చేందుకు కృషి చేస్తామని న్యాయమూర్తులకు వివరించారు. న్యాయవాదులు మరియు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం తమ ముఖ్య లక్ష్యమని వారు పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బి. సంజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షురాలిగా వి. మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దారిపల్లి అశోక్, సంయుక్త కార్యదర్శిగా పి. సురేందర్, క్రీడా కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్, లైబ్రరీ కార్యదర్శిగా నందు పటేల్ మరియు ఖజాంచీగా ఎల్. ఆర్. పద్మజ బాధ్యతలు చేపట్టారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా సి. విట్టల్ రెడ్డి, అంబాదాస్, నర్సిములు, సందీప్, అరుణ కుమారి, సుజాత, ప్రభాకర్ పాల్గొన్నారు. భేటీ సందర్భంగా న్యాయమూర్తులు నూతన కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో న్యాయవాదుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజలకు అందించే న్యాయ సేవల విస్తరణలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం పరస్పర సహకారం మరియు న్యాయ వ్యవస్థ పురోగతికి దోహదపడే దిశగా ఒక సానుకూల అడుగుగా నిలిచింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


**చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందడి**




**చేవెళ్ల, ఏప్రిల్ 6 (వుదయం) :** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ ఎ. కవిత సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఎన్నాళ్లకో కలుసుకున్న పాత స్నేహితులతో సంభాషణలు జరిపి, ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, కళాశాల అభివృద్ధికి తాము అందించగల సహకారంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కాంచనలత మాట్లాడుతూ... "పూర్వ విద్యార్థులు కళాశాలకు గర్వకారణం. వారి సహకారం కళాశాల అభివృద్ధికి కీలకం" అని పేర్కొన్నారు. కన్వీనర్ ఎ. కవిత మాట్లాడుతూ... ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## డీజేలపై నిషేధం

- ఈ నెల 8 నుండి 23 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయి
- ధర్నాలు, ర్యాలీలు, సభలకు అనుమతి తప్పనిసరి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు



**సిద్దిపేట, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు కమిషనర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆంక్షలు తేదీ: 0804 2026 ఉదయం 06:00 గంటల నుండి తేదీ: 23042026 ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. బహిరంగ సభలు, ర్యాలీలకు అనుమతి కోరాలి. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు లేదా సమావేశాలు నిర్వహించకూడదని పోలీసులు వెల్లడించారు. ఒకవేళ అత్యవసరంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, ముందుగా సంబంధిత డివిజన్ ఏసిపి నుండి లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలి. బంద్‌ల పేరిట బలవంతంగా దుకాణాలు, కార్యాలయాలను మూయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శబ్ద కాలుష్యం నుండి ప్రజలను కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డీజే వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు మరియు పరీక్షల సమయంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అయితే సంబంధిత ఏసిపి అనుమతి పొందాలి. అనుమతి లేకుండా డీజేలు వాడితే ఉపకరణాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తారు. పోలీస్ యాక్ట్ 1861, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి మరియు బిఎన్ఎస్ (BNS) సెక్షన్ల ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యంగా సెక్షన్ 223 BNS, 70(A), 70(B), 76 వంటి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి ) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్లోని నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదుల పైన పండిట్ దీన్ దయాల్ ప్రవచించిన ఏకాదత్మ మానవతావాదం అనే సిద్ధాంతంతో మొదటిసారి లోకసభలో రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించి దేశంలో అత్యధికంగా పార్లమెంటు స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న పార్టీ బిజెపి అని నేషన్ ఫస్ట్ పర్సన్ నెక్స్ట్ జాతీయ వాదం అనే నినాదంతో జన సంఘంగా ప్రస్థానాన్ని ప్రారంభించి 1980 ఏప్రిల్ 6 అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా రూపాంతరం చెందిందని ఈ 46 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పార్టీ ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నప్పటికీ ఈరోజు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉందని అన్నారు. బిజెపి అన్ని కులాలకు అన్ని మతాలకు సమానమైన అవకాశాలను ఇస్తున్న ఏకైక పార్టీ అని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసి నాగరాజు, సచిన్, సుమన్ రావు, రచ్చ చక్రధర్, ఎన్ ఆర్ కె. ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సతీష్‌కృష్ణ, శ్రీకాంత్, కౌశిక్ నాయుడు, పాండు, అప్పారావు, కూన ప్రసాద్, ఈశ్వరరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివలింగానికి పూజలు

**మాజీ స్పీకర్ మధుసూదన చారి ప్రత్యేక అభిషేకం**




**శంకర్‌పల్లి, ఏప్రిల్ 06 (వుదయం) :** శంకర్‌పల్లి మండల్ చందిప్ప గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన మరకత శివలింగాన్ని సోమవారం మాజీ స్పీకర్ మధుసూదన చారి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శివలింగానికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా అభిషేకం చేసి దర్శనం చేసుకున్నారు. చందిప్ప గ్రామంలో ఉన్న ఈ పురాతన శివలింగానికి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉండటంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తున్నదని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

మాజీ స్పీకర్ కు ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మరకత శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అభిషేకం అనంతరం శివలింగాన్ని దర్శించుకుని భక్తితో ప్రార్థనలు చేశారు. ఈ సమయంలో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, మరకత శివలింగం చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కలిసి మాజీ స్పీకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని మాజీ స్పీకర్ హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చందిప్ప గ్రామంలోని మరకత శివలింగ మహిమాన్విత చరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు ఇలాంటి ప్రముఖుల సందర్శనలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## బిజెపి ఆవిర్భావ వేడుకలు

**మేడిపల్లి, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :** పీర్జాదిగూడ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ జనరల్ సెక్రెటరీ కొండ కింద వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పీర్జాదిగూడలో పార్టీ శ్రేణుల మధ్య వాసుదేవ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ..... జాతీయ వాదమే శ్వాసగా సేవా భావమే మార్గంగా "వికసిత్ భారత్" లక్ష్య సాధనకై అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కమలనాధుడికి ఈరోజు పండుగ రోజు అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దార్శనికతతో ఏక భారతం శ్రేష్ఠ భారతం నిర్మాణంలో భాగస్వాములు అవుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నమిలికొండ అనిల్ రెడ్డి, బండి మహేష్ యాదవ్, మోహన్ జి. సురేష్, సుజాత మాధవి, గోపాల్, జి .రావుల మహేష్, ఏనుగు శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి ప్రవీణ్, వినయ్, నాగేంద్రబాబు, లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## లక్ష్యసాధనకు క్రమశిక్షణ కీలకం

**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమతా వెంకట్ రెడ్డి**




**చేవెళ్ల, ఏప్రిల్ 6 (వుదయం):** విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సోమవారం చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమతా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామేన సమీపంలోని సంస్కృతి స్కూల్‌లో నిర్వహించిన "కలకృతి" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు శైలజ, కల్యాణి, మనీషాతో కలిసి విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ...లక్ష్యసాధనకు కృషి, క్రమశిక్షణ అత్యంత అవసరమని, చదువుపై ఆసక్తి పెంపొందిస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె సూచించారు. పాఠశాల దశలోనే బలమైన పునాది ఏర్పడితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అందుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని సందడి నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు శశిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నిరంజన్ ప్రిన్సిపాల్ రెహానా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE IX Addl. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S.No. 800 OF 2026**

BETWEEN:
1. Sridhar Kumar Pagadala s/o Late P Ashok Kumar aged 47 years occ: business, presently residing at H No. 98/C Sanjeev Reddy Nagar Colony Hyderabad 500038.
2. Pagadala Anoop Kumar s/o Late P Ashok Kumar aged 45 years occ: business R/o H No. 13-5-637/1, Sattana Galli, Hara Darwaza, Mustaid pura , Asif Nagar Karwan Sahu, Hyderabad 500006.
3. Radha Chintala w/o Chintala Venkata Vamsi Krishna aged 42 years Occ: Home Maker, R/o H No. 13-5-637/1, Kumartwadi, Asif Nagar, Hyderabad, Telangana 500006
3. Pagadala Swaroopa Rani w/o Late P Ashok kumar aged 61 years occ: home maker H No. 13-5-637/1, Sattana Galli, Hara Darwaza, Mustaid pura, Asif Nagar Karwan Sahu, Hyderabad 500006.
...Plaintiffs

And
1. All concerned.
2. The Tahsildar/Mandal Revenue Officer, Asif Nagar Hyderabad.
...Defendants

Please take notice that the above plaintiffs herein has filed a suit for declaring the plaintiffs as legal heir of LATE Sri. Pagadala Ashok Kumar instituted against (Defendant no.1) All concerned the court hereby summoned All concerned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 21/04/2026 at 10:30 O' clock in the forenoon to answer the claim, and further your all are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense;
Take notice that in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.

///By order of the Hon'ble Court///

**P N Praveen Kumar, B Mukesh Goud, M Gopal, & M Chandrashakeraiah**
**Juslex Lawfirm,** Advocates/ Partners
Juslex Lawfirm, Advocates
Office at Flat No. 514 B Block, Royal Pavilion Apartment, Ameerpet Road, Punjagutta Colony, Hyderabad 500016
Telangana cell No. 9848949008., praveenvakil@gmail.com, juslex.lawfirm@gmail.com




“ భవిష్యత్తులో ఇలాంటి నేరాలు (సాతన్ కుళం లాకప్ హత్యలు) జరగకుండా చూడడానికి ఈ శిక్ష ఒక నిరోధకంగా పనిచేయాలి. నేరం తీవ్రత దృష్ట్యా కేవలం యావజ్జీవ కారాగార శిక్ష సరిపోదు. ఈ ఘటన సమాజ నైతికతను దెబ్బ తీసింది. ఈ తీర్పు సమాజ మనస్సాక్షిని, నైతికతను ప్రతిబింబించాలి. లాకప్ మరణాల విషయంలో 2011లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, ఇలాంటి కస్టడీ మరణాలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. అందువల్ల, గరిష్ట శిక్ష విధించడమే ఉత్తమమైన మార్గం. వీరిలో ఎవరు ఆ తండ్రి కొడుకులను ఎక్కువ కొట్టారో వేరెవరు తక్కువ కొట్టారో ఆ తేడా చెప్పడం సాధ్యం కాదు. (నిరాయుధులుగా ఉన్న తండ్రి, కుమారుడిని రాత్రంతా దారుణంగా హింసించడం అత్యంత అరుదైన విషయం. నిందితులు విద్యావంతులైన అధికారులు. ఇది సాధారణమైన నేరం కాదు. కేవలం యావజ్జీవ శిక్ష విధిస్తే, అది పోలీసు విభాగంలో భయాన్ని కలిగించదు. దోషుల యెడల ఎటువంటి దయ చూపరాదు. వారికి గరిష్ఠ శిక్ష విధించాల్సిందేనని తమిళనాడు ప్రభుత్వం ఇంతకుముందే గట్టిగా నొక్కిచెప్పింది.) ”

– న్యాయమూర్తి, మదురై అదనపు జిల్లా న్యాయస్థానం

## వే'మన'పద్యం

మ్రుచ్చు గుడికిబోయి ముడివిప్పునేగాని
పొసగస్వామిజూచి మ్రొక్కడతడు
కుక్క యిల్లుసొచ్చి కుండలు వెదుకదా
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# నిష్పాక్షిక నిర్ణయాలు తీసుకోవాలి

లోక్ సభ నియోజకవరాల పునర్వ్యవస్థీకరణ(డీలిమిటేషన్ ) నేటి దేశ రాజకీయాల్లో కీలక చర్చనీయ అంశం అయింది.. రాష్ట్రాల జనాభా ప్రకారం నిర్ణయమయ్యే ఆ రాష్ట్రాల లోక్ సభ నియోజకవర్గాల సంఖ్య ఉత్తరాది, దక్షిణాది మధ్య తేడాలకు దారి తీస్తున్నది. కుటుంబ నియంత్రణ పాటించడం, జనాభా దామాషాలో లోక్ సభ సీట్లు పెంచడం –ఈ రెండూ పరస్పర విరుద్ధమైన అంశాలు.దేశ జనాభాను అదుపు చేయడం కోసమే డీలిమిటేషన్ ప్రక్రియను సుదీర్ఘకాలం వాయిదా వేశారు. అయితే ఆ లక్ష్య సాధనకు దక్షిణాది రాష్ట్రాలు చిత్తశుద్ధితో, ప్రణాళికబద్ధంగా పని చేసి తమ జనసంఖ్యను పరిమితం చేసుకొని వారి జీవితాలనూ బాగు చేశాయి. కాని ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం దానిని గాలికి వదిలేశాయి, పర్యవసానంగా వాటి జనాభా అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. ఏ ఆశయం కోసమైతే డీలిమిటేషన్ ను వాయిదా వేశారో అది నెరవేరకపోగా జనసంఖ్య ను బట్టి నియోజకవర్గాలను పెంచడమనేది దక్షిణాదికి శాపంగానూ, ఉత్తరాదికి వరంగానూ మారడం ఒక వైచిత్రి. లోక్ సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33శాతం స్థానాల రిజర్వేషన్ కల్పనను , లోక్ సభ సీట్ల పెంపును ఒకేసారి అమల్లోకి తేవాలని కేంద్రం ఇప్పుడు సంకల్పించింది.చట్టసభల్లో మహిళల కోటా పెంచడానికి ఆమోదించిన నారీ శక్తి వందన్ చట్టాన్ని అమలు చేసే విషయం డీలిమిటేషన్ తో ముడిపడి వుంది. మొదట్లో 1971 జనాభా లెక్కల ప్రకారం ఇప్పటి లోక్ సభ బలాన్ని నిర్ణయించారు. ప్రస్తవానికి 2026 తర్వాత చేపట్టే జనాభా లెక్కల ప్రకారం లోక్ సభ నియోజకవర్గాల సంఖ్యను తిరిగి నిర్ణయించాలని, అంతవరకు వాటిని స్తంభింప జేయాలని 2001నాటి 84 వ రాజ్యాంగ సవరణ చెబుతున్నప్పటికీ 2001 జనాభా లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏ లెక్కలు తీసుకున్నా కుటుంబ నియంత్రణ అసమ అమలు అసలు తిరకాసును సృష్టిస్తున్నది. ప్రగతి పథంలో నడిచినందుకూ కేంద్రానికి అధిక ఆదాయాన్ని సమకూరుస్తున్నందుకు నియోజక వర్గాల తక్కువ పెంపుతో తమను శిక్షించదలచారా అని దక్షిణాది బిగ్గరగా ప్రశ్నిస్తున్నది.అన్ని రాష్ట్రాలకు సమానంగా లోక్ సభ స్థానాలను 50 శాతం పెంచదలచినట్టు కేంద్రం చెబుతున్నది.ప్రధాని మోడీ కూడా ఇదే మంచి పద్ధతి అని భావిస్తున్నట్టు ఆయన ప్రసంగాలను బట్టి అర్థం అవుతున్నది.దీనివల్ల కూడా ఉత్తరాది మూక బలం పెరిగి ఆ మేరకు దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అభ్యంతరం బయలు దేరింది. ఇది కొట్టిపారేయదగినది కాదు. అందుచేత నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణలో దక్షిణాదికి ఎక్కువ స్థానాలను, ఉత్తరాది రాష్ట్రాలకు తక్కువ సీట్లను కేటాయించాలి. లేదా ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను పరిమితం చేసుకునేంత వరకు ప్రస్తుత సంఖ్యలోనే లోక్ సభ స్థానాలను స్తంభింప జేసి ఇందులోనే మహిళలకు కోటా కల్పించాలని కొందరు పెద్దలు చేస్తున్న సూచనను పాటించాలి .ఈ విషయంపై ఈ నెల 16 నుంచి 18 వరకు ఈ అంశంపై పార్లమెంటులో చేపట్టే చర్చ సమగ్రంగా కులంకషంగా సాగుతుందని కోరుకుందాం.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఆత్మగౌరవ పునరుద్ధరణ ఎప్పుడు?

కాలం కలసి రాకపోతే తాడే పామై కరుస్తుందన్నది ఒక లోకోక్తి. తనకు ఎదురులేదన్నట్లుగా నల్లేరు మీద బండిలా నడుస్తున్న నరేంద్రమోడీ పరిస్థితి అలాగే ఉందా ? కాలవైపరీత్యం గాకపోతే పొగిడిన మీడియా నోళ్లే అపహాస్యపు శీర్షికలు పెడతాయని ఎవరైనా ఊహించారా ! తాజాగా ఒక వార్త శీర్షిక ఇలా ఉంది. '' ఇరాన్ యుద్ధ పరిహాసం : ఏడు సంవత్సరాల్లో తొలిసారిగా టెహరాన్ నుంచి చమురు తెచ్చుకోనున్న భారత్ ''. ఆంగ్లలో ఐరనీ అనే పదానికి పరిహాసం, ఎగతాళి, గేలి ఇలా పర్యాయపదాలు ఎన్నో ఉన్నాయి. మీడియా ఇలాంటి శీర్షిక పెట్టటానికి కారకులు ఎవరు ? కచ్చితంగా నరేంద్రమోడీ తప్ప మరొకరు కాదు. అమెరికాను పక్కన పెట్టి హార్ముజ్ జలసంధిని తెరిపించేందుకు ఐరోపాలోని ధనిక దేశాలు ప్రారంభించిన పక్రియలో భాగంగా బ్రిటన్ కోరిక మేరకు 60దేశాల జాబితాలో మనం కూడా చేరాము. ఇది డోనాల్డ్ ట్రంప్‌కు కోపం తెప్పిస్తుందో ఏం పాడో, లేకపోతే ''అనుమతి'' ఇచ్చాడా, ఏదైనా జరిగి ఉండవచ్చు, ఇంకా ఇలాంటి వాటిని ఎన్ని చూడాల్సి వస్తుందో ! ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తరువాత జరిగిన పరిణామాలను కాషాయదళాలు మింగా కక్కలేకుండా ఉన్నాయి. కడుపులో ఉన్న ఇరాన్ వ్యతిరేకతను వెల్లడించలేరు, ఇజ్రాయెల్, అమెరికా అనుకూలతను దాచుకోలేని ఒక మానసిక స్థితి,దీనికి చికిత్స లేదు. ఒక నాడు మన దిగుమతుల్లో ఇరాన్ చమురు అగ్రభాగాన ఉంది. అలాంటిది 2019 నుంచి కొనుగోలు నిలిపివేశాము.మనకు ఎక్కడ లబ్ది ఉంటే అక్కడ కొనుక్కుంటాము అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో పోల్చితే ఇరాన్ చమురు ధర పెరిగిందనా, నాణ్యత పడిపోయిందనా ? ఎందుకు నిలిపివేసినట్లు, తిరిగి ఎందుకు కొనుగోలు చేస్తున్నట్లు ? జవాబుదారీ తనంలో '' ఘనత '' వహించిన పెద్దలు నోరు, మెదపరు, ఎందుకంటే దేశం కోసం–ధర్మం కోసం మౌనంగా ఉన్నాం అంటారు. ఏం జరిగినా నోర్మూసుకొని ఉండాలని ఏ సనాతన ధర్మం, ఏ పురాణాలు, ఇతిహాసాలు చెప్పాయి. పాండవులకు అన్యాయం జరిగితే శ్రీకృష్ణుడి రాయబారం, సీతను తిరిగి తనవద్దకు పంపి యుద్ధాన్ని నివారించాలని వాలి కుమారుడు అంగదుడిని శాంతి సందేశంతో రావణుడి వద్దకు పంపిన రాముడు (ఇప్పుడు ఇరాన్ యుద్ధంలో మధ్యవర్తి పాత్ర పోషిస్తామన్న పాకిస్తాన్ను బ్రోకర్ అని చౌకబారుగా వర్ణించిన పెద్దలు ఇతిహాసాల్లో జరిగిందాన్ని కూడా అలాగే అంటారేమో ఖర్మ) గురించి చదువుకున్నాం.అందని ద్రాక్ష పుల్లన అన్నట్లు మనలను ఎవరూ నమ్మని కారణంగా ఎవరూ పిలవటం లేదు, పెద్దరికం వహించాలని కోరటం లేదు గనుక దళారీ అని కసి తీర్చుకున్నాం. ఇప్పుడు మరి 60దేశాల చొరవలో మన పాత్రను ఎలా వర్ణిస్తారో తెలియదు. డోనాల్డ్ ట్రంప్ బెదిరిస్తే మనం మిత్రదేశమైన ఇరాన్నుంచి చమురు దిగుమతులు నిలిపివేసి అమెరికాను ''సంతుష్టీకరించేందుకు '' ప్రయత్నించాం. ఇప్పుడు అదే అమెరికా కావాలంటే ఇరాన్ చమురు కొనుక్కోవచ్చు అని చెప్పగానే ఉరుకులు పరుగులతో ఎగబడ్డాం.రెండూ మోడీ ఏలుబడిలోనే జరిగాయి.ఎంత ఆత్మగౌరవం ! ఇరాన్ నుంచి పింగ్ షన్ అనే చమురు టాంకరు ఆరులక్షల పీపాల చమురుతో బయలుదేరి గుజరాత్‌లోని వాడినర్ రేవుకు చేరనుందని వార్తలు.మన తీరుతెన్నులు చూస్తున్న ఇరాన్, ఇతర దేశాల దగ్గర మన గౌరవం పెరిగిందా తరిగినట్లా ? రష్యా చమురు సంగతి కూడా అంతే అనుకోండి. అమెరికా ఆంక్షలను ధిక్కరించి మాస్కో నుంచి చమురు దిగుమతి చేసుకోలేదా అని అడ్డు సవాళ్లు విసిరే వారు టెహరాన్ నుంచి ఎందుకు నిలిపివేశారో చెప్పాలి. మతకోణం ఉందంటే ఉలిక్కిపడతారా ? అమెరికా ఆడించినట్లు ఆడి 145 కోట్ల దేశం పరువు ఎవరు తీశారు ? ఇరాన్ విషయంలో అమెరికా తన లక్ష్యాలను గుట్టుచప్పుడు కాకుండా మార్చుకుంది, హార్ముజ్ జలసంధి నుంచి మీ చమురు మీరు తెచ్చుకోండి మేం చేసేదేమీ లేదని చేతులెత్తేశాడు ట్రంప్. మనం మాత్రం అతగాడి తోకపట్టుకు నడిచి ఇప్పుడు వ్రతం చెడ్డా ఫలం దక్కని స్థితిలో పడ్డాం.ఏం గతంలో వద్దన్నారుగా ఇప్పుడు కావాల్సి వచ్చిందా అని ఇరాన్ అనలేదు గనుక సరిపోయిందిగాని, అని ఉంటే ? అమెరికా మబ్బులను చూసి చేతిలోని ముంతలో నీరు పారపోసుకోకూడదని గ్రహిస్తారా ! అమెరికా మీద వ్యతిరేకతతో ఎత్తుగడగా భారత్ పట్ల ఇరాన్ అనుకూలంగా వ్యవహరించిందని, పోరు ముగిసిన తరువాత కూడా అదే విధంగా ఉంటుందా అనే సందేహాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఏప్రిల్ నాలుగవ తేదీన గుజరాత్ వాడినార్ రేవుకు చేరనుందని చెప్పిన ఇరాన్ నౌక మూడు రోజులుగా ప్రయాణ దిశ మార్చుకొని చైనా వైపు పయనిస్తున్నదని శుక్రవారం నాడు నౌకల కదలికలను నమోదు చేసే కెప్లర్ సంస్థ పేర్కొన్నది. అయితే వాణిజ్య నౌకలు ఎప్పుడు దిశమార్చుకుంటాయో తెలియదని నౌకనుంచి అందుతున్న సంకేతాలను బట్టి చివరకు అది ఎక్కడకు చేరేది చెప్పలేమని కూడా తెలిపింది. ఎందుకు ఇలా జరిగింది అన్న ప్రశ్నకు రిటోలియా అనే సంస్థ చెప్పినదాని ప్రకారం గతంలో 30 నుంచి 60 రోజుల వరకు చెల్లింపులకు గడువు ఇచ్చేవారని, ఆ చమురును అమ్మింది ఎవరో, కొనుగోలు చేసింది ఎవరో కూడా వెల్లడి కాలేదని, ఇప్పుడు ఆ షరతులను కఠినతరం గావించటం కారణం కావచ్చంటున్నారు. చెల్లింపుల సమస్య పరిష్కారమైతే తిరిగి భారత్ వైపు ప్రయాణించవచ్చని కూడా రిటోలియా పేర్కొన్నది.వాడినార్‌లో రష్యా కంపెనీ రోస్‌నెఫ్ట్‌కు చెందిన నయారాఎనర్జీ సంస్థ ఏడాదికి రెండు కోట్ల టన్నుల సామర్థ్యం గల చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తున్నది.

తన రాజకీయ ప్రయోజనం, ఆధిపత్యం, ఇరాన్ చమురును కొల్లగొట్టేందుకు, ఇజ్రాయెల్ కోసం చేసే రాజకీయాల్లో భాగంగా టెహరాన్‌పై ఆంక్షలు విధించింది. అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసే వారి తాటవలుస్తామని ట్రంప్ బెదిరించాడు.చైనా మరికొన్ని దేశాలు ఖాతరు చేయకుండా దిగుమతులు చేసుకున్నాయి. అంతకు ముందు 2018–19లో మన దిగుమతి అవసరాల్లో 10–12శాతం అంటే 23–24 మిలియన్ టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకున్నాం. ట్రంప్ 2019లో ఆంక్షలు విధించటంతో ఆ ఏడాది మే నెల నుంచి క్రమంగా తగ్గించి 2019–20లో రెండు మిలియన్ టన్నులకు పరిమితం చేసి తరువాత పూర్తిగా నిలిపివేశాం. అంతకు ముందు మనదేశానికి రాయితీలతో పాటు అప్పుకూడా ఇచ్చింది. వాటినే నరేంద్రమోడీ యుపిఏ ప్రభుత్వం చేసిన చమురు అప్పును తాను తీర్చాల్సి వచ్చిందని ప్రచారం చేయటమే గాక ఆ పేరుతో సెస్సులు, ఇతర భారాలను మోపిన అంశాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. తరువాత రష్యా నుంచి కొనుగోలు చేశాము, దాని మీద కూడా ఆంక్షలు విధించటంతో గరిష్టంగా రోజుకు 20లక్షల పీపాల దిగుమతిని ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో సగానికి తగ్గించుకున్నాం. ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన ట్రంప్ రష్యా , ఇరాన్ నుంచి చమురు తెచ్చుకోవచ్చు అంటూ మనకు ''అనుమతి'' ఇచ్చాడు. ఇప్పుడు గతంలో ఇచ్చిన రాయితీని మనం కోల్పోయాము, మార్కెట్ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది.ఎందుకీ దుస్థితి ? యుద్ధం కారణంగా ఇప్పటికే జనం మీద భారాలు మోపటం ప్రారంభించారు,పవర్ పెట్రోల్, పరిశ్రమల్లో వాడే డీజిల్, ఇథనాల్ లేని పెట్రోలు, గృహ, వాణిజ్య గ్యాస్ ధరలను పెంచారు.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తరువాత కచ్చితంగా ధరలు పెరుగుతాయి. ఇప్పటికి ఇప్పుడు ఇరాన్ పోరు ముగిసినప్పటికీ ఇంధన ధరలు తగ్గే అవకాశం లేదని ఐరోపా యూనియన్ హెచ్చరించింది. బ్రెంట్ రకం చమురు పీపా ధర 70 నుంచి 120 డాలర్ల వరకు పెరిగింది.మనం కొనుగోలు చేసే ముడి చమురు కూడా ఇదేవిధంగా పెరిగింది. సంక్షోభం ముగిసిన తరువాత పూర్వపు స్థితికి ధరలు దిగివస్తాయా ? జనం మీద భారం మోపటం లేదంటూనే మానసికంగా సిద్ధం చేస్తున్నారు. చమురు మార్కెట్ కంపెనీలకు వస్తున్న నష్టాలను భరించేందుకు ఎక్సయిజ్ పన్ను రద్దు చేశామని చెప్పారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) ద్వారా మార్చి 27న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. నాలుగు వారాల్లో ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 75శాతం పెరిగాయని తెలిపారు. అయినా కొనుగోలు ధరలకంటే తక్కువకే కంపెనీలు వినియోగదారులకు సరఫరా చేస్తున్నాయని, పెట్రోలు మీద లీటరుకు రు.26, డీజిలు మీద 81.90 నష్టం వస్తున్నదని, రెండూ కలిపితే రోజుకు రు.2,400 కోట్ల మేర వాటికి నష్టం వస్తున్నదని పేర్కొన్నారు. ఆసియాలో 30 నుంచి 50, ఉత్తర అమెరికాలో 20, ఐరోపాలో 30శాతం ఇంధన ధరలు పెరిగినట్లు పెట్రోలియం శాఖా మంత్రి హరదీప్ సింగ్ పూరీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ముందు రెండు మార్గాలు ఉన్నాయని ఒకటి భారీగా ధరలు పెంచటం రెండవది నష్టాలను ప్రభుత్వం భరించటం అంటూ రెండోదానికే ప్రధాని నిర్ణయించినట్లు చెప్పారు. నరేంద్రమోడీ అధికారానికి వచ్చిన తరువాత గ్యాస్ మీద నామమాత్ర సబ్సిడీ తప్ప పెట్రోలు, డీజిలు మీద సబ్సిడీ పూర్తిగా ఎత్తివేశారు. సెస్సుల పేరుతో లక్షల కోట్ల భారం మోపారు. 2022కు ముందు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగితే ఆమేరకు పెంపు తగ్గితే తగ్గింపు అన్న విధానాన్ని అమలు చేశారు. ఆ ఏడాది ఏప్రిల్ నుంచి ఆ విధానాన్ని పక్కన పెట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినా వినియోగదారులకు తగ్గించలేదు.ముందే చెప్పుకున్నట్లు అసెంబ్లీ ఎన్నికల తరువాత అసలు రంగు బయటపడుతుంది.ప్రతి రోజుకు వస్తున్న రు.2,400 కోట్లను ప్రభుత్వం భరించాలంటే నెలకు 72వేల కోట్లు అవుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగాయని దిగుమతులు నిలిపివేసి రైతులను ఇబ్బంది పెట్టిన పాలకులను ఎవరైనా నమ్ముతారా ? గత పది సంవత్సరాల్లో దాదాపు 25లక్షల కోట్ల రూపాయలను అదనపు ఎక్సయిజ్, సెస్సుల రూపంలో వినియోగదారుల నుంచి పిండుకున్న ఘనత మరచి పోగలమా ?



రానున్న రోజుల్లో ముడిచమురు ధరల గురించి రాయిటర్స్ మార్చినెలలో జరిపిన విశ్లేషణలో 2026లో బ్రెంట్ రకం ముడి చమురు సగటున 82.85 డాలర్లు ఉంటుదని పేర్కొన్నారు.ఫిబ్రవరిలో చెప్పిన 63.85 డాలర్లకంటే ఇది 30శాతం ఎక్కువ. యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున ఈ అంచనాలు మారిపోవచ్చు.ఏప్రిల్ 11వరకు రష్యా చమురు కొనుగోలుకు ట్రంప్ '' అనుమతి '' గడువు ఉంది.తరువాత ఆ పిచ్చివాడు ఏం చేస్తాడో తెలియదు. మార్కెట్ చరిత్రను చూస్తే 2008లో ముడి చమురు ధర గరిష్టంగా 145 డాలర్లకు చేరింది.ఇరాన్ పోరు ఇంకా కొనసాగితే ఆ రికార్డును అధిగమించవచ్చని జోస్యం చెబుతున్నారు.సంక్షోభం మే మొదటి పక్షం వరకు కొనసాగితే 150 డాలర్లకు చేరవచ్చని జెపి మోర్గాన్స్ బ్యాంక్ ఏప్రిల్ మూడవ తేదీన పేర్కొన్నది.(మరికొన్ని సంస్థలు రెండువందల డాలర్లు అన్నాయి) అంతకు ముందు రోజు బ్రెంట్ రకం ధర 109 డాలర్లు ఉండగా సమీప భవిష్యత్‌లో 120–130 డాలర్ల మధ్య ఉండవచ్చని మోర్గాన్స్ అంచనా వేసింది. ఎలాంటి షరతులు లేకుండా హార్ముజ్ జలసంధిని ఒక వేళ ఈ రోజు తెరిచినా సరఫరా వ్యవస్థ పునరుద్ధరణకు మూడు నుంచి ఆరునెలలు పడుతుందని చమురు రంగ నిపుణులు అంటున్నారు.దాడుల్లో జరిగిన నష్టాల తీవ్రత వెల్లడైన తరువాత మరింత స్పష్టత వస్తుంది. ఇప్పటికైతే అంతా అనిశ్చితే, అస్పష్టతే !



ఎం కోటేశ్వరరావు
8331013288

# బ్రాండ్ బానిసలం అవుతున్నామా?

నేటి ఆధునిక సమాజంలో గాలి, నీరు, ఆహారం తర్వాత మనిషిని ఎక్కువగా శాసిస్తున్నది ఏదైనా ఉందంటే అది బ్రాండ్. ఒకప్పుడు బ్రాండ్ అంటే కేవలం నాణ్యతకు, మన్నికకు ఒక భరోసా. కానీ, నేడు అది ఒక సామాజిక హోదా (Status Symbol). ఒక వ్యక్తి వేసుకునే చొక్కా కాలర్ మీద ఉన్న లోగో, జేబులో ఉన్న స్మార్ట్‌ఫోన్ వెనుక ఉన్న చిహ్నం.అతను సమాజంలో ఏ స్థాయిలో ఉన్నాడో నిర్ణయించే కొలబద్దలుగా మారిపోయాయి. ఈ క్రమంలో మన మధ్యతరగతి కుటుంబాలు ఒక విచిత్రమైన, వర్ణించలేని మానసిక సంఘర్షణలోకి నెట్టివేయబడ్డాయి. తమ జేబుకు తగినట్లు జీవించాలా? లేక పక్కింటి వాడు చూసి అసూయపడేలా జీవించాలా? అనే ప్రశ్న ప్రతి నెలాఖరున జీతం రాగానే వారిని వేధిస్తోంది.

హైదరాబాద్ లాంటి మహానగరంలో ఒక మధ్యతరగతి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కథను తీసుకుందాం. నెలకు యాభై వేల రూపాయల జీతం. పైకి చూడటానికి గౌరవప్రదమైన సంపాదన. కానీ, అద్దెలు, ఈఎంఐలు, పిల్లల స్కూల్ ఫీజులు, పెరిగిన నిత్యావసర ధరల తర్వాత చేతిలో మిగిలేది అతి స్వల్పం. అయితే, ఆఫీసులో కొలీగ్స్ వాడే ఐఫోన్లు, స్నేహితులు వేసుకునే బ్రాండెడ్ షూస్ చూసినప్పుడు అతనిలో ఒక తెలియని అభద్రతా భావం మొదలవుతుంది. తన కొడుకు స్కూల్‌లో అందరూ నైకీ షూస్ వేసుకుంటున్నారని మొండికేస్తాడు. భార్య మనసు యాపిల్ వాచ్ మీద ఉంటుంది. తను కూడా ఆఫీసు పార్టీకి వెళ్లినప్పుడు సాధారణ చొక్కా వేసుకుంటే తక్కువగా చూస్తారేమోనన్న భయం. ఇది ఒక్క కుటుంబం కథ కాదు, ఇది కోట్లాది మధ్యతరగతి గుండె చప్పుడు. అవసరం లేకపోయినా, శక్తి లేకపోయినా బ్రాండ్ కోసం పరితపించడం నేడు ఒక సామాజిక వ్యాధిగా మారుతోంది.

వినియోగదారుల పరిశోధన సంస్థలు వెల్లడిస్తున్న గణాంకాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. భారతీయ మధ్యతరగతి కుటుంబాలు తమ నెలవారీ ఆదాయంలో దాదాపు 18% నుండి 25% వరకు కేవలం బ్రాండెడ్ దుస్తులు, గ్యాడ్జెట్లు మరియు విలాసవంతమైన ఖర్చులకే వెచ్చిస్తున్నాయి. కానీ, వారి భవిష్యత్తు కోసం చేసే పొదుపు మాత్రం 8% కంటే తక్కువగా ఉంటోంది. అంటే, మనం రేపటి భద్రతను తాకట్టు పెట్టి, ఇవాల్టి ప్రదర్శన కోసం ఆరాటపడుతున్నాం అన్నమాట.ఈ బ్రాండ్ పిచ్చి హఠాత్తుగా పుట్టుకురాలేదు. దీని వెనుక కార్పొరేట్ కంపెనీల భారీ వ్యూహం ఉంది. టీవీ ప్రకటనలు ఒక ఎత్తు అయితే, నేటి ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబ్ వ్లాగర్లు చేసే హడావుడి మరో ఎత్తు. వారు చూపే అన్‌బాక్సింగ్ వీడియోలు, స్టార్‌బక్స్ కాఫీ కప్పులతో దిగే ఫోటోలు చూసి మధ్యతరగతి యువత అదే అసలైన జీవితం అని భ్రమిస్తోంది. ఒకప్పుడు కేవలం అవసరం కోసం వస్తువు కొనేవారు. ఇప్పుడు 'ఫోమో' (FOMO - Fear Of Missing Out) వల్ల కొంటున్నారు. అంటే, ఎదుటివాడి దగ్గర ఉన్నది నా దగ్గర లేకపోతే నేను వెనుకబడిపోతానేమో అన్న ఆందోళన. అందుకే జేబులో చిల్లి గవ్వ లేకపోయినా, క్రెడిట్ కార్డులను అరిగేలా వాడి మరీ బ్రాండెడ్ లోగోల కోసం వేల రూపాయలు ధారపోస్తున్నారు.



అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ విష సంస్కృతి పిల్లల మనసుల్లోకి పాకడం. స్కూళ్లలో పిల్లల మధ్య ఆరోగ్యకరమైన పోటీ కంటే, బ్రాండ్ల పోటీ పెరిగిపోతోంది. మంచి మార్కులు రావడం కంటే, లేటెస్ట్ గ్యాడ్జెట్ ఉండటం గొప్పగా భావిస్తున్నారు. బ్రాండెడ్ వస్తువులు లేని పిల్లలు తాము ఏదో వెనుకబడిపోయామని, తమ తల్లిదండ్రులు తక్కువ స్థాయి వారని న్యూనతా భావానికి (Inferiority Complex) గురవుతున్నారు. ఈ మనస్తాపం చూడలేక తల్లిదండ్రులు తమ ఇన్సూరెన్స్ ప్రీమియంలను పక్కన పెట్టి, హెల్త్ పాలసీలను రద్దు చేసుకుని మరీ పిల్లలకు ఖరీదైన బహుమతులు కొనిస్తున్నారు. మనం పిల్లలకు విలువలను నేర్పించాల్సింది పోయి, వస్తువుల ధరలను నేర్పిస్తున్నాం.నలభై వేలు సంపాదించి లక్ష రూపాయల జీవితాన్ని అనుభవించాలని కోరుకోవడమే మధ్యతరగతి యొక్క అతిపెద్ద విషాదం.బ్రాండ్ అంటే పూర్తిగా చెడ్డది అని కాదు. ఒక వస్తువు నాణ్యతగా ఉండి, ఎక్కువ కాలం మన్నిక ఇస్తుందంటే అది ఖచ్చితంగా పెట్టుబడే. కానీ, ఇక్కడ సమస్య ఏమిటంటే చాలామంది నాణ్యత కోసం కాకుండా, కేవలం ఆ లోగో కోసం డబ్బు చెల్లిస్తున్నారు. ఒక సాధారణ టీ షర్ట్ ఇచ్చే సౌకర్యం కంటే, దాని మీద ఉండే గుచ్చీ లేదా అర్మానీ అనే అక్షరాలు ఇచ్చే అహంకారం కోసమే ఆరాటం. ఆ లోగో మీకు శారీరకంగా ఏ సౌకర్యాన్ని ఇవ్వదు, కానీ ఇతరుల ముందు మిమ్మల్ని కొద్దిసేపు గొప్పగా చూపిస్తుంది. ఆ కొద్దిసేపు కోసం జీవితకాలపు పొదుపును త్యాగం చేయడం ఎంతవరకు సమంజసం?

మనస్తత్వవేత్తలు దీనిని సామాజిక పోలిక సిద్ధాంతం (Social Comparison Theory) అని పిలుస్తారు. మనం ఎప్పుడూ మనల్ని మన చుట్టూ ఉన్నవారితో పోల్చుకుంటాం. సోషల్ మీడియా వల్ల ఈ పోలిక ఇప్పుడు కేవలం పక్కింటి వారితోనే కాదు, ప్రపంచంలో ఎక్కడో ఉన్న ధనవంతులతో కూడా మొదలైంది. ఈ నిరంతర పోలిక మనలో అసంతృప్తిని పెంచుతోంది. మార్కెటింగ్ కంపెనీలు ఈ బలహీనతను వాడుకుని, మీరు ఈ వాచ్ కొంటే విజేతలు అవుతారు,ఈ కారులో ప్రయాణిస్తేనే మీరు ఉన్నత వర్గం అనే భ్రమలను కల్పిస్తున్నాయి. గుర్తింపును వస్తువుల ద్వారా కొనుక్కోలేము అనే నిజాన్ని మనం మర్చిపోతున్నాం.ఈ బ్రాండ్ మోజు వెనుక మరో చీకటి కోణం ఉంది. అది క్రెడిట్ కార్డుల వినియోగం. చాలా కుటుంబాలు తమ వద్ద డబ్బు లేకపోయినా, ఈఎంఐల రూపంలో బ్రాండెడ్ వస్తువులను కొంటున్నారు. నెలాఖరుకు వచ్చేసరికి వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో బ్రాండెడ్ బట్టలు కట్టుకుని రాకపోతే అది ఒక అవమానంగా భావిస్తున్నారు. బయటకు నిగనిగలాడే బట్టలు, చేతికి ఖరీదైన గడియారాలు ఉన్నా.. ఇంట్లో మాత్రం అనారోగ్యం వస్తే ఆసుపత్రి ఖర్చుల కోసం ఇతరుల ముందు చేయి చాచాల్సిన దుస్థితి నేడు అనేక కుటుంబాల్లో కనిపిస్తోంది.మనం ఈ బ్రాండ్ మాయలో నుండి బయటపడాలంటే కొన్ని ప్రాథమిక మార్పులు అవసరం.నేను ఈ వస్తువును ఎవరి కోసం కొంటున్నాను? అని ప్రశ్నించుకోవాలి. నా అవసరం కోసమా? లేక పదిమందికి చూపించుకోవడం కోసమా? వస్తువు పేరు చూసి కాదు, దాని ఉపయోగాన్ని బట్టి కొనడం అలవాటు చేసుకోవాలి. వేయి రూపాయల వస్తువు ఐదేళ్లు వస్తే, ఐదు వేల రూపాయల బ్రాండ్ వస్తువు కంటే అదే మేలు.పిల్లలకు చిన్నప్పటి నుండే డబ్బు విలువను, పొదుపు ప్రాముఖ్యతను నేర్పాలి. ప్రేమను ఖరీదైన వస్తువులతో కాదు, నాణ్యమైన సమయంతో కొలవాలని వారికి తెలియజెప్పాలి. ఇతరుల లైఫ్ స్టైల్ చూసి కుంగిపోకుండా, మన వాస్తవికతను మనం ప్రేమించడం నేర్చుకోవాలి. చివరగా ఒక్క మాట బ్రాండ్ అనేది కేవలం ఒక పరికరం మాత్రమే. అది మనిషిని లేదా అతని వ్యక్తిత్వాన్ని నిర్వచించదు. ఒక మనిషి గొప్పతనం అతను సమాజానికి చేసే మేలులో, అతని ప్రవర్తనలో, అతను పెంచుకున్న బంధాలలో ఉంటుంది కానీ.. అతను ధరించే బూట్లలోనో, వాడే ఫోన్ లోనో ఉండదు. మధ్యతరగతి ప్రజలు ఈ సత్యాన్ని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మేలు. లోగోల కోసం కాకుండా, లోతైన విలువల కోసం జీవిద్దాం. అప్పుడే మన జీవితం ఒక అందమైన బ్రాండ్‌గా మారుతుంది.



డా.సూర్యదేవర రామకృష్ణ
9490754169

## నాడీ సంబంధ రుగ్మత ఆటిజమ్

వయస్సుకు తగిన మానసిక ఎదుగుదల లేకుండా ఉండే పరిస్థితి బాల్యంలోనే ప్రారంభమై జీవితకాల నాడీ సంబంధ ఆటిజమ్ రుగ్మతగా మారుతుంది. ప్రతి వంద మంది పిల్లల్లో ఒక్కరికి ఈ సమస్య వస్తుంది. ఆటిజమ్ రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి, ఆ కుటుంబాలకు బాసటగా నిలువడానికి, ఆటిజమ్ పట్ల అపోహలను తొలగించడానికి ప్రతి ఏట 02 ఏప్రిల్ రోజున "ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం ఇతివృత్తంగా "ఆటిజమ్ మానవీయత – ప్రతి వ్యక్తి జీవితం విలువైనదే (ఆటిజమ్ అండ్ హ్యూమానిటీ ; ఎవ్రీ లైఫ్ హైజ్ వ్యాల్యూ)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత్‌లో ప్రతి 68 మంది పిల్లల్లో ఒక్కరికి ఆటిజమ్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తేలడం విచారకరం. ఇండియాలో దాదాపు 18 మిలియన్ల ఆటిజమ్ రోగులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆటిజమ్ రుగ్మతను ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డి)గా కూడా పిలుస్తారు. ఆటిజమ్ రావడానికి కారణాలుగా జన్యుపరమైనవి, గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్లు, గర్భిణి తీవ్ర ఉద్రేకానికి గురికావడం, మెదడులో స్రవించే రసాయనాలు తగిన మోతాదులో స్రవించకపోవడం, నెలలు నిండకుండా ప్రసవం కావడం, కుటుంబ సభ్యులు తగిన సమయం ఇవ్వకపోవడం లాంటివి ప్రధానమైనవిగా పేర్కొనబడినవి. ఆటిజమ్ బారిన పడిన పిల్లలు వయసుకు తగిన మానసిక పరిపక్వత చూపకపోవడం, ఒంటరిగా ఉండడం, వ్యక్తుల కళ్లల్లోకి చూడకపోవడం, ఇతరుల పిల్లలతో కలిసి ఆడుకోవడానికి విముఖత చూపడం, చేసిన పనులనే పదే పదే చేయడం, గాయాలు తగిలినా గుర్తించకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం, పిలిచినా పలుకకపోవడం, సరిగా మాట్లాడకపోవడం, అకారణంగా ఏడ్వడం లాంటి లక్షణాలను ప్రదర్శిస్తారు. ఆటిజమ్ రుగ్మత బారిన పడిన పిల్లల తల్లి తండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరమని తెలుసుకోవాలి. పిండిపదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, జనిత లవణాలు, విటమిన్లు, జింక్, ఐరన్, సెలినియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్–ఈ, విటమిన్–కె లాంటి పోషకాలు కలిగిన ఆహారం అందించడం తల్లితండ్రుల బాధ్యత అని మరువరాదు. కాలీఫ్లవర్, బ్రొకోలీ, పెప్పర్, నారింజ, బత్తాయా, పైనాపిల్, స్ట్రాబెరీ, బొప్పాయి, బీన్స్, పుట్టగొడుగులు, పొద్దుతిరుగుడు విత్తనాలు లాంటి పోషకాహారాన్ని అందించాలి. గర్భిణీలు తగు పోషకాహారం తీసుకోవడం, తల్లులు దులవాట్లకు దూరంగా ఉండడం, గర్భిణిలు డాక్టర్ సలహాలు, తల్లులు వాయు కాలుష్యానికి/క్రిమిసంహారక మందులకు దూరంగా ఉండడం, గర్భిణిలు అన్ని రకాల టీకాలను తీసుకోవడం, గర్భంలో శిశువు కదలికల పట్ల వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలు ఆటిజమ్ సమస్యకు విరుగుడునా పని చేస్తాయని తెలుసుకోవాలి.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



# జాతీయం-అంతర్జాతీయం



## ప్రధాన న్యాయమూర్తి ఫోన్ కాల్స్ స్వీకరించలేరా?

**మాల్దా ఘటనపై బెంగాల్ ప్రధాన కార్యదర్శిని మందలించిన సుప్రీం కోర్టు**

**ఆయన క్షమాపణ చెప్పాలని ఆదేశం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (వుదయం) :**

సర్ కార్యకలాపాలలో నిమగ్నమైన ఏడుగురు న్యాయాధికారులను ఏప్రిల్ 1వ తేదీన మాల్దా జిల్లాలో ఘెరావ్ చేసి, దాడి చేశారనే ఆరోపణలు వచ్చిన రోజున, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌ను స్వీకరించనందుకు పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శిని సుప్రీం కోర్టు సోమవారం మందలించింది. మాల్దా ఘటనకు సంబంధించి పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేసిన 26 మంది జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నప్పటికీ, వారిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారించాలని కూడా కోర్టు ఆదేశించింది.

ఎన్ఐఏ సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సమర్పించగా, దాని ఆధారంగా కోర్టు తన సంపూర్ణ అధికారాన్ని ఉపయోగించి, ఈ ఘటనకు సంబంధించిన కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జయమాల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం, పశ్చిమ బెంగాల్ అధికార యంత్రాంగం విశ్వసనీయత దెబ్బతింటోందని, సచివాలయంలోకి, ప్రభుత్వ కార్యాలయాల్లోకి రాజకీయాలు చొచ్చుకు వస్తున్నాయని పేర్కొంది. సంఘటన జరిగిన రోజున కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన ఫోన్ కాల్స్ ను స్వీకరించనందుకు, ధర్మాసనం పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ నారియాలాను తీవ్రంగా మందలించింది. ఇది జిల్లా యంత్రాంగం వైఫల్యాన్ని సూచిస్తుందని పేర్కొంటూ, ఆయన క్షమాపణ చెప్పాలని ఆదేశించింది.

ప్రత్యేక విస్తృత పునఃసమీక్ష (సర్) పనిలో నిమగ్నమైన న్యాయాధికారులను గంటల తరబడి ముట్టడించిన మాల్దా ఘటన వాస్తవానికి ముందస్తు ప్రణాళికతో, ఉద్దేశపూర్వకంగా జరిగిందని కోర్టు పేర్కొంది. ఓటర్ల జాబితాల నుండి మినహాయించిన వారి 60 లక్షలకు పైగా అభ్యంతరాలను పరిష్కరించేందుకు కొనసాగుతున్న ఈ ప్రక్రియలో పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన ఏడు వందల మంది న్యాయాధికారులను నియమించారు.

## పుదుచ్చేరి ప్రభుత్వం ప్రజాకాంక్షల ప్రతిరూపం కాదు

**అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తాం**

**పుదుచ్చేరి, ఏప్రిల్ 6 (వుదయం):**

పుదుచ్చేరి ప్రభుత్వం అక్కడి ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం కాదని, అది వాస్తవానికి ఢిల్లీ వారిపై రుద్దిన ప్రభుత్వమని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం ఆరోపించారు. లాస్‌పేట్‌లో జరిగిన ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ, పుదుచ్చేరిలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అక్కడి ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం కాదని, అది ఢిల్లీ వారిపై రుద్దిందని చాలా స్పష్టంగా తెలుస్తోంది. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించే అంశంపై ఎప్పటి నుంచో ప్రశ్నలు ఉన్నాయి. బీజేపీ దీనిని వాగ్దానం చేసినప్పటికీ, నెరవేర్చలేదు. పుదుచ్చేరి అదానీ సొంతం కావాలని బీజేపీ కోరుకుంటోంది. వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన కారైకాల్ ప్రాంతాన్ని ఇప్పటికే ఆయనకు విక్రయించేశారని ప్రతిపక్ష నాయకుడు తీవ్ర ఆరోపణలు చేశారు.

అధికార పక్షంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, అన్ని కాంట్రాక్టులపైనా 30 శాతం కమీషన్ వసూలు చేస్తున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వం ఒక కమీషన్ ఏజెంట్‌గా మారిపోయింది. ఇక్కడ 'మద్యం లైసెన్సుల రాజ్' నడుస్తోంది; ప్రజలు ఎంతగా ఫిర్యాదు చేసినా, ఎటువంటి చర్యలూ ఉండటం లేదు.



వీరు ప్రజల సొమ్మునే కాదు, దేవుడి సొమ్మును కూడా దోచుకుంటున్నారు; శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోతున్నాయని ఆయన విమర్శించారు.

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు.

ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.


## తన కేసు తానే వాదించుకోనున్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (వుదయం):**

ఆరోపిత ఎక్సైజ్ విధాన వ్యవహారంలో విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మను తప్పించాలంటూ ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన దరఖాస్తుకు సంబంధించి, గురువారం ఢిల్లీ హైకోర్టులో స్వయంగా ఆయనే తన వాదనను వినిపించనున్నారు.

తన కేసును తానే వాదిస్తారన్న ఊహాగానాల మధ్య, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి తన భార్య సునీతా కేజ్రీవాల్‌తో కలిసి సోమవారం ఈ కేసు విచారణ నిమిత్తం ఢిల్లీ హైకోర్టుకు చేరుకున్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో తనతో పాటు మరో 22 మందిని నిర్దోషులుగా విడుదల చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా సీబీఐ దాఖలు చేసిన అప్పీలు విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత్ శర్మను తప్పించాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన దరఖాస్తుపై ఢిల్లీ హైకోర్టు సీబీఐ స్పందనను కోరింది.

జస్టిస్ శర్మ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆమెను ఈ కేసు నుండి తప్పించాలని కోరారు. అంతకుముందు, ఈ కేసును



మరో బెంచ్‌కు అప్పగించాలని కోరుతూ ఆయన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక అభ్యర్థన చేశారు. పరిపాలనాపరంగా చేసిన ఆ అభ్యర్థనను, ఈ కేసు కేటాయింపు జస్టిస్ శర్మకు ప్రస్తుత రోస్టర్ ప్రకారమే జరిగిందని పేర్కొంటూ తిరస్కరించినట్లు లైవ్‌లా నివేదిక పేర్కొంది. ఈ కేసులో కేజ్రీవాల్, మరో 22 మంది విడుదలను సవాలు చేస్తూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించేందుకు కేజ్రీవాల్, ఇతరులకు మార్చి 16న ఢిల్లీ హైకోర్టు మరింత సమయం ఇచ్చిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణను కోర్టు ఏప్రిల్ 6కు వాయిదా వేసింది.

**నిష్పక్షపాత విచారణపై సందేహాలు**

గతంలో మార్చి 11న, కేజ్రీవాల్, ఇతరులు, జస్టిస్ స్వర్ణకాంత శర్మ నియమిత ధర్మాసనం నుండి కేసును బదిలీ చేయాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయకు లేఖ రాశారు. ఈ విషయంలో విచారణ నిష్పక్షపాతంగా లేదా తటస్థంగా ఉండదని తమకు తీవ్రమైన, సహేతుకమైన అనుమానం ఉందని వారు పేర్కొన్నారు.

మార్చి 9, 2026న జరిగిన తొలి విచారణ సందర్భంగా, ఈ కేసులో కేజ్రీవాల్‌ను, మరో 22 మందిని నిర్దోషులుగా విడుదల చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వు దోషపూరితమైనదని హైకోర్టు ప్రాథమిక అభిప్రాయాన్ని నమోదు చేసి, నోటీసులు జారీ చేసిందని, అయితే ఆ నిందితుల వాదనలు వినకుండానే ఈ చర్య తీసుకుందని వారు వాదించారు.

మార్చి 13న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అరుణ్ భరద్వాజ్ జారీ చేసిన ఒక ప్రకటన ద్వారా, జస్టిస్ ఉపాధ్యాయ బదిలీ అభ్యర్థనను తిరస్కరించారు.

## ఢిల్లీ ఘటనలో నిందితుడి అరెస్టు

- గేటును బలంగా ఢీకొట్టుకుంటూ లోపలికి వెళ్లిన సరబ్‌జీత్ సింగ్
- నియంత్రిత ప్రవేశం కోసం ఉద్దేశించిన గేట్ నం. 2 గుండా దూసుకెళ్లిన కారు
- ఢిల్లీ అసెంబ్లీ లోపల పుష్పగుచ్ఛాన్ని పెట్టిన డ్రైవర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (వుదయం):**

సోమవారం మధ్యాహ్నం సమయంలో ఓ కారు వేగంగా ఢిల్లీ శాసనసభ ప్రాంగణపు సరిహద్దు ద్వారాలలో ఒకదాని గుండా దూసుకువచ్చి, గేటును బలంగా ఢీకొట్టుకుంటూ లోపలికి వెళ్లిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు.

దర్యాప్తు సమయంలో లభించిన పత్రాల ప్రకారం, ఆ వాహనం కారును నడుపుతున్న వ్యక్తి అయిన సరబ్‌జీత్ సింగ్ పేరిటే నమోదై ఉంది. ఈ ఘటన జరిగిన కొన్ని గంటలకే ఆ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ భద్రతా ఉల్లంఘన కారణంగా అధికారులు ఆ ప్రాంగణమంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. నియంత్రిత ప్రవేశం కోసం ఉద్దేశించిన గేట్ నం. 2 గుండా ఆ కారు దూసుకెళ్లగలిగింది. ఈ ఘటన జరుగుతున్న సమయంలో, ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ వాహనంపై సిరా చల్లినట్లు వార్తలు రావడం ఉద్రిక్తతను మరింత పెంచింది. రికార్డులలో ఆ వాహనపు ఇంజిన్ నంబరు కూడా ప్రస్తావించి ఉంది; అంతేకాకుండా, ఆ వాహన రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 26, 2026న జారీ చేసినట్లు అవి సూచిస్తున్నాయి.

నిందితులలో మరో ఇద్దరు టాక్సీ డ్రైవర్లు మిగిలిన ఇద్దరు నిందితుల విషయానికి వస్తే, వారిద్దరినీ సరబ్‌జీత్‌తో పాటే అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే, ప్రాథమిక విచారణలో ఈ ఘటనలో వారికి ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదు. ఈ ఇద్దరూ టాక్సీ డ్రైవర్లని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా పోలీసులు వారిని విచారిస్తున్నారు.

**ఢిల్లీ అసెంబ్లీ లోపల పుష్పగుచ్ఛాన్ని పెట్టిన డ్రైవర్**

ముసుగు ధరించిన కారు డ్రైవర్ ఆవరణ లోపల ఒక పుష్పగుచ్ఛాన్ని ఉంచి పారిపోయాడు.

ఎఎన్ఐ ఉటంకించిన పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఆ కారు అతి వేగంగా దూసుకుపోతూ గేటు వద్ద కాపలాగా ఉన్న సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కంట పడకుండా తప్పించుకుంది. అధికారులు తర్వాత అక్కడ వదిలివెళ్లిన పుష్పగుచ్ఛాన్ని తనిఖీ చేసి, అందులో ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లేవని నిర్ధారించారు.

ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షి ఒకరు ఎఎన్ఐతో మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది తన వైపు దూసుకొస్తుండటంతో ఆ వ్యక్తి ఒక తెల్ల కారులో పారిపోయినట్లు తెలిపారు. నేను ఒక తెల్ల కారును చూశాను. అది గేటును ఢీకొని ఢిల్లీ అసెంబ్లీ ప్రాంగణంలోకి ప్రవేశించింది. ఆ కారు సుమారు 5 నిమిషాల పాటు లోపలే తిరిగింది. ఒక భద్రతా సిబ్బంది ఆ కారు వైపు పరుగెత్తుకుంటూ వెళ్లగానే, ఆ వ్యక్తి కారును వేగంగా నడిపి అసెంబ్లీ బయటకు వెళ్లిపోయాడు, అని ఆయన చెప్పారు.

## అరుణాచల్ సీఎంపై విచారణకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (వుదయం):**

అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టు సోమవారం సీబీఐని ఆదేశించింది. తన కుటుంబ సభ్యులకు చెందిన సంస్థలకు ప్రభుత్వ కాంట్రాక్టులను ఇస్తూ, ఖండూ వారికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి.

**సుప్రీంకోర్టు ఏమంది?**

రెండు వారాల్లో ప్రాథమిక విచారణ (పీఈ) నమోదు చేయాలని సీబీఐని ఆదేశిస్తున్నాం" అని జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని, జస్టిస్‌లు సందీప్ మెహతా ,ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సేవ్ మోన్ రీజియన్ ఫెడరేషన్, వాలంటరీ అరుణాచల్ సేన దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) కారణంగా ఈ కోర్టు ఉత్తర్వులు వెలువడటం గమనార్హం. జనవరి 1, 2015 నుండి డిసెంబర్ 31, 2025 వరకు జరిగిన ప్రభుత్వ పనుల కేటాయింపును ఈ ప్రాథమిక విచారణ పరిధిలోకి తీసుకుంటుంది అని ధర్మాసనం పేర్కొంది. బహిరంగ టెండర్ ఎందుకు జరగలేదు, పారదర్శకత లేని ఈ ప్రక్రియ టెండర్ల కేటాయింపు, నిధుల ప్రవాహం, చెల్లింపులపై ఎలాంటి ప్రభావం చూపింది అనే ప్రశ్నలతో సహా, ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో (పిఐఎల్) లేవనెత్తిన అన్ని ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి కోర్టు సిబిఐకి అనుమతి ఇచ్చింది.

**సమగ్ర విచారణకు సీబీఐకి అనుమతి**

అంతేకాకుండా, ఖండుతో సంబంధం ఉన్న సంస్థల 'ప్రయోజనకర యాజమాన్యం' కి సంబంధించిన అంశాలను, అలాగే ఆ సంస్థల ద్వారా నిధుల లావాదేవీలు ఏ విధంగా జరిగాయో విచారించడానికి కూడా న్యాయస్థానం సీబీఐకి అనుమతి ఇచ్చింది. ఖండు, ఆయన భార్య, ఆయన తండ్రి రెండవ భార్య రిన్చిన్ డ్రేమా, ఆయన మేనల్లుడు సెరింగ్ తాషీలకు సంబంధించిన సంస్థలకు ప్రత్యేకంగా కేటాయించిన అన్ని ఒప్పందాలను సీబీఐ పరిశీలించవచ్చు. నాలుగు నెలల తర్వాత విచారణ పురోగతి నివేదికను సమర్పించాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది.

ముఖ్యంగా, ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో (పిఐఎల్) ఆరోపణలు కేవలం తవాంగ్ జిల్లాకు మాత్రమే సంబంధించినవని రాష్ట్రం వాదించగా, ఈ పిటిషన్ మొత్తం రాష్ట్రానికి సంబంధించినదని కోర్టు పేర్కొంది. పిటిషనర్ సంస్థ తవాంగ్‌లో ఉన్నందున మాత్రమే మీరు తవాంగ్‌కు సంబంధించి పిటిషన్ దాఖలు చేయడానికి ఎంచుకున్నారు అని కూడా అది పేర్కొంది. పెమా ఖండు 2016 నుండి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన మాజీ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు కుమారుడు; 2016 నుండి, పలుమార్లు పార్టీలు మారారు. సెప్టెంబర్ 2016లో, ఈయన కాంగ్రెస్ పార్టీ నుండి 'పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్'కు మారారు, ఆపై డిసెంబర్ 2016లో బీజేపీలో చేరారు.

## హిమంత ఆస్తులపై ఇసిఐకి కాంగ్రెస్ ఫిర్యాదు

**గువాహతి, ఏప్రిల్ 6 (వుదయం):**

తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భార్యకు గల ఆరోపిత విదేశీ ఆస్తులను వెల్లడించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ సోమవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.

అతని కుటుంబానికి దుబాయ్‌లో ఆస్తులు ఉన్నాయా, అమెరికాలోని వయోమింగ్‌లో కంపెనీలు ఉన్నాయా, లేదా బినామీ సంస్థల ద్వారా ఆస్తులను మళ్లించారా అనే విషయాలపై పార్టీ ప్రశ్నలు లేవనెత్తిన ఒక రోజు తర్వాత ఈ ఫిర్యాదు వచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు సమర్పించిన ఒక వినతిపత్రంలో, జలుక్‌బారి నుండి శర్మ ప్రత్యర్థి అయిన బిదిషా నియోగ్ కూడా, అటువంటి సమాచారాన్ని దాచిపెట్టారనే ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు.

శర్మ భార్యకు చెందినవని ఆరోపిస్తున్న రెండు ఆస్తులను ఆమె ప్రస్తావిస్తూ, ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని వెల్లడించకపోవడం' తప్పనిసరి నిబంధనలను ఉల్లంఘిస్తుందని, దానివల్ల నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.

అస్సాం ముఖ్యమంత్రి భార్య అమెరికాలోని దుబాయ్, వయోమింగ్‌లలో వెల్లడి చేయని ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలపై, మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 కింద కేసు నమోదు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేసింది.

అస్సాం ముఖ్యమంత్రి భార్య వద్ద యుఎఇ, ఈజిప్ట్, ఆంటిగ్వాబార్బుడాలకు చెందిన మూడు పాస్‌పోర్ట్‌లు, దుబాయ్‌లో రెండు ఆస్తులు, అమెరికాలోని షెల్ కంపెనీలలో ఆస్తులు ఉన్నాయని కాంగ్రెస్ మీడియా, పబ్లిసిటీ చైర్మన్ పవన్ ఖేరా ఆదివారం ఆరోపించారు.

రాహాలో జరిగిన ఎన్నికల సభ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులపై "అసత్యాలను" ప్రచారం చేస్తూనే, శర్మ విదేశాలలో తన ఆస్తులను మరియు వ్యాపార ప్రయోజనాలను దాచిపెడుతున్నారా అని అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. అస్సాంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, శర్మకు సంబంధించిన ఆరోపిత, వెల్లడించని విదేశీ ఆస్తులు, వ్యాపార కార్యకలాపాలపై దర్యాప్తు చేపడుతుందని ఆయన ఉద్ఘాటించారు.





కాగా, శర్మ భార్యకు మూడు విదేశీ పాస్‌పోర్ట్‌లు ఉన్నాయా, దుబాయ్‌లో ఆస్తులు ఉన్నాయా, అమెరికాలో కంపెనీలు ఉన్నాయా, లేదా షెల్ కంపెనీలలో ఆస్తులు ఉంచారా అని కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా, గోగోయ్ ప్రశ్నించిన ఒక రోజు తర్వాత, ఒక పాకిస్తానీ సోషల్ మీడియా గ్రూప్ నుండి తప్పుడు సమాచారాన్ని ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ ఈ ఆరోపణలను కల్పించిందని ముఖ్యమంత్రి హిమంత సోమవారం ఉదయం పేర్కొన్నారు.

గౌహతిలో ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో శర్మ మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకే ఈ ఆరోపణలు చేశారని, ఇది చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరం అని అన్నారు. తన భార్యపై ఆరోపణలు చేయడానికి కాంగ్రెస్ ఉపయోగించిన పత్రాలను 'పాకిస్తానీస్ ఇన్ అజ్మాన్' అనే సోషల్ మీడియా గ్రూప్ నుండి సేకరించారని, ఆ దేశానికి చెందిన ఒక వ్యక్తి ఫోటో ఉన్న పాస్‌పోర్ట్‌పై ఆమె ఫోటోను మార్ఫింగ్ చేశారని కూడా ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా చేసిన ఆరోపణలకు వ్యతిరేకంగా, తన భార్య రినకి భూయాన్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. శర్మ భార్య వద్ద యుఎఇ, ఈజిప్ట్, ఆంటిగ్వాబార్బుడా దేశాలకు చెందిన మూడు పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని, అలాగే దుబాయ్‌లో రెండు ఆస్తులు, అమెరికాలోని షెల్ కంపెనీలలో ఆస్తులు ఉన్నాయని ఖేరా ఆదివారం ఆరోపించారు.

## పశ్చిమాసియాలో యుద్ధ సెగలు

**వుదయం డెస్క్, ఏప్రిల్ 6 :**

హొర్ముజ్ జలసంధిని తెరవాలని, లేదంటే తమ విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై బాంబు దాడులు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన మంగళవారం గడువు సమీపిస్తుండటంతో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. కాగా, తెహ్రాన్ ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఈ క్రమంలోనే అది ప్రయోగించిన క్షిపణులను, డ్రోన్లను అడ్డుకున్నట్టు ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు ప్రకటించాయి. ఇలా ఉండగా, దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగించింది, అక్కడ అది మొత్తం గ్రామాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసింది.

**తాజా పరిణామాలు**

**ఇరాన్‌లో..** ఇరాన్ మీడియా కథనాల ప్రకారం, తెహ్రాన్‌లోని షరీఫ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సమీపంలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఒక ఇంధన కేంద్రం దెబ్బతినడంతో ఆ పరిసర ప్రాంతంలో పెట్రోల్ కొరత ఏర్పడింది. ఈ దాడి వల్ల విశ్వవిద్యాలయం మసీదు కూడా దెబ్బతిన్నట్లు తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. తెహ్రాన్‌లోని బహారెస్తాన్ కౌంటీలో ఒక నివాస ప్రాంతంపై రాత్రిపూట జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో, 10 ఏళ్లలోపు వయస్సు గల నలుగురు బాలికలు, ఇద్దరు బాలురు మరణించినట్లు 'ఫార్స్' వార్తా సంస్థ వెల్లడించింది. ఈ దాడిలో కనీసం 13 మంది మరణించినట్లు ఆ సంస్థ అంతకుముందే తెలిపింది. తమ భారీ నీటి కేంద్రంపై జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ దాడిని "విజ్ఞానశాస్త్రం, మానవ ఆరోగ్యానికి వ్యతిరేకంగా జరిగిన నేరం"గా ఇరాన్ అణు శక్తి సంస్థ ఖండించింది. మార్చి 27న ఇరాన్‌లోని ఖోండాబ్ భారీ నీటి ఉత్పత్తి కేంద్రంపై దాడి జరగడంతో, ఆ కేంద్రం పనిచేయని స్థితికి చేరుకుంది.

**గల్ఫ్‌లో..** ఇరాన్ నుండి క్షిపణి, డ్రోన్ ముప్పు పొంచి ఉందని గుర్తించిన వెంటనే, ఫుజైరాలోని వాయు రక్షణ



వ్యవస్థ అప్రమత్తమై స్పందించిందని యుఎఇ అధికారులు తెలిపారు. టెలికమ్యూనికేషన్ల సంస్థ డియుకి చెందిన ఒక భవనాన్ని డ్రోన్ లక్ష్యంగా చేసుకుందని ప్రభుత్వ ఆధ్వర్యంలోని వామ్ వార్తా సంస్థ వెల్లడించింది. అబుదాబిలో, పైనుండి రాలిన శకలాల తాకిడి వల్ల ఘనా దేశానికి చెందిన ఒక వ్యక్తికి స్వల్పంగా గాయపడ్డట్టు నగర మీడియా కార్యాలయం తెలిపింది. యుద్ధానికి సంబంధించిన ఏ పరిష్కారమైనా హొర్ముజ్ జలసంధి గుండా ప్రవేశానికి హామీ ఇవ్వాలని యుఎఇ అధ్యక్ష సలహాదారు అన్వర్ గర్గాష్ అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని, దాని క్షిపణులను, డ్రోన్లను కట్టడి చేయడంలో విఫలమయ్యే ఒప్పందం మరింత ప్రమాదకరమైన, మరింత అస్థిరమైన మధ్యప్రాచ్యానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన హెచ్చరించారు. దేశ రక్షణ వ్యవస్థ రెండు డ్రోన్‌లను అడ్డుకుందని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే, దీనికి సంబంధించి ఎటువంటి అదనపు వివరాలను వెల్లడించలేదు.

**యుఎస్‌లో..** హొర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవకపోతే, వంతెనలు, విద్యుత్ కేంద్రాలతో సహా ఇరాన్ పౌర మౌలిక సదుపాయాలపై దాడి చేస్తామని ట్రంప్ బెదిరించారు. మంగళవారం ఇరాన్‌లో పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకే రోజు జరగనున్నాయి. దానిలాంటిది మరేదీ ఉండదు!!! ఆ జలసంధిని తెరవండిరా , లేకపోతే మీకు నరకం చూపిస్తాం! అని ఘాటైన తిట్లతో రాశారు. తరువాత ట్రంప్, ఏప్రిల్ 7, మంగళవారం రాత్రి 8 గంటల ఇటి (అర్ధరాత్రి జిఎంటి)ని ఒక నిర్దిష్ట గడువుగా నిర్ణయించారు.

**ఇజ్రాయెల్‌లో..** ఇరాన్ క్షిపణులను సైన్యం అడ్డుకుందని ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. ఈ దాడితో బీర్షెబాతో సహా దక్షిణ ఇజ్రాయెల్ అంతటా ఆందోళనలు రేకెత్తాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

స్థానిక మీడియా నివేదికల ప్రకారం, ఉత్తర ఇజ్రాయెల్‌లోని హైఫా నగరంలో 10కి పైగా స్థావరాలపై దాడులు జరిగాయి. వైనెట్ న్యూస్ సంస్థ కథనం ప్రకారం, మధ్య ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన తాజా దాడుల నేపథ్యంలో, పెతా టిక్వాలో క్షిపణి నిరోధక క్షిపణుల కారణంగా ఒక 34 ఏళ్ల మహిళ "తీవ్రంగా గాయపడ్డారు.

**లెబనాన్, గాజా, వెస్ట్ బ్యాంక్‌లో**

**లెబనాన్:** ఇజ్రాయెల్ డ్రోన్లు దక్షిణ లెబనాన్‌లోని క్ఫర్ రుమ్మన్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని అల్ జజీరా ప్రతినిధులు పేర్కొన్నారు.

**గాజా:** వఫా వార్తా సంస్థ ప్రకారం, ఆదివారం రాత్రి గాజా నగరంలోని యార్మూక్ స్టేడియం సమీపంలో పౌరుల సమూహంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఒక పాలస్తీనియన్ మరణించగా, మరికొందరు గాయపడ్డారు.

**వెస్ట్ బ్యాంక్:** ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ అంతటా ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడులలో, ఒక పాలస్తీనా యువకుడిపై కాల్పులు జరిపి అతడిని గాయపరచగా, మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు వఫా వార్తా సంస్థ తెలిపింది.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎంజీఎం ఉద్యోగి 'సదరం'పై అనుమానాలు!




**ఎంజీఎంలో నకిలీ దివ్యాంగ సర్టిఫికేట్‌తో ఉద్యోగం**
**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**
**కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ నేతల డిమాండ్**
**నిందితుడి సదరం సర్టిఫికేట్ రీ-వెరిఫికేషన్ చేయాలని వినతి**

**వరంగల్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):** వరంగల్ ఎంజీఎం (MGM) ఆసుపత్రిలో నకిలీ దివ్యాంగ ధ్రువపత్రంతో టైపిస్టుగా ఉద్యోగం పొందిన వ్యక్తిపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ.. ముసుకు కృష్ణ (S/o వీరమల్లు) అనే వ్యక్తి 2010లో 'సదరం' ద్వారా పిపిఆర్పీ కేటగిరీ కింద లైఫ్ లాంగ్ దివ్యాంగ సర్టిఫికేట్ పొందాడని తెలిపారు. సదరు సర్టిఫికేట్‌తో ఎంజీఎం ఆసుపత్రిలోని పెన్షన్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సంపాదించి, ప్రస్తుతం ప్రమోషన్ కోసం ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపించారు.

**వాస్తవ దివ్యాంగులకు అన్యాయం :**
అతడు నకిలీ ధ్రువపత్రంతో ఉద్యోగంలో కొనసాగుతుండటం వల్ల, అర్హులైన అసలైన దివ్యాంగులకు తీరని అన్యాయం జరుగుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అతనికి ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి, సర్టిఫికేట్‌ను రీవెరిఫికేషన్ చేయాలని వారు కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయంపై విచారణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో విహెచ్పీస్ జిల్లా అధ్యక్షులు బాబురాజు యాదవ్, ఎమ్మార్పీఎస్ వరంగల్ మండల అధ్యక్షులు కన్నెబోయిన ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహించినా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06 (వుదయం జిల్లా ప్రతినిధి):**
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డిఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు
ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే పరిష్కరించాలి



**ప్రజావాణి దరఖాస్తులు 58**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**
**సూర్యాపేట ఏప్రిల్ 6(వుదయం):**
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డీఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జడ్పీ శిరీష ఆర్డీవో వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, హాజరైనారు.

## విద్యాలయాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు రూపొందించాలి**
**విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్ -06:**
విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌలిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ,ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యం




**– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**హనుమకొండలో నూతన ఈవీఎం, వీవీప్యాట్ గోదాం ప్రారంభం**
**హనుమకొండ, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :**
రాష్ట్రంలో ఈవీఎంల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పటిష్టమైన వసతులతో నూతన గోదాములను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి) సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని రెడ్ క్రాస్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి ఆయన ప్రారంభించారు. భద్రతా ప్రమాణాలు పర్యవేక్షణ గోదాంను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఈఓ కీలక నిర్ణయాలను వెల్లడించారు. 24 గంటల గోదాం వద్ద నిరంతరం పోలీస్ బందోబస్తు, సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుంది. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాంను తెరవడం లేదా మూసివేయడం జరుగుతుంది. ఎనుమాముల మార్కెట్ యార్డులోని పాత స్ట్రాంగ్ రూముల నుండి ఈవీఎంలను రేపటి నుంచి పటిష్ట భద్రత మధ్య ఈ నూతన గోదాంకు తరలించనున్నారు.రాజకీయ పార్టీలకు విజ్ఞప్తిత్వరలో రాష్ట్రంలో చేపట్టబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మరియు మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల వివరాల సరిచూత కోసం రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.స్థానికంగా ఉండే వ్యక్తులనే బీఎల్ఏలుగా నియమించి, ఓటర్ల జాబితా సవరణలో పాలుపంచుకోవాలని కోరారు.హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవోలు రమేష్, నారాయణ మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి, బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్లను జిల్లా యంత్రాంగం ఘనంగా సన్మానించింది.

## నాణ్యమైన ఆహారం తీసుకోండి



**ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వరంగల్, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :**
నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి హెడ్ పోస్టాఫీస్ సర్కిల్ వరకు 'ఈట్ రైట్ వాక్' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) వాక్థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ....ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కల్తీ ఆహారం మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు."ఈట్ రైట్ - ఫైట్ డిసీజ్", "ఈరోజు సరైన ఆహారం - ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి, కల్తీలేని ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ రోజు నుంచి వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదులు లేదా సూచనల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424, 9885820544 ను సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, మౌనిక, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు, డివై ఎస్ ఓ అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట పూర్ణచందర్, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఉపాధికి ముప్పు
### టెస్కో టెండర్ రద్దుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



**నల్గొండఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :**
చేనేత సహకార సంఘాల ద్వారా జరుగుతున్న యూనిఫాంలు, దుప్పట్ల సరఫరా టెండర్లను రద్దు చేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టళ్ల విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు, దుప్పట్లు రాష్ట్ర చేనేత సహకార సంఘం (టెస్కో) ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాల ద్వారా తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.2026 27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల యూనిఫాంల తయారీ కోసం సుమారు రూ.105.50 కోట్ల విలువైన టెండర్ టెస్కోకు ఇవ్వబడినప్పటికీ, దాన్ని రద్దు చేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయం తీసుకోవడం వల్ల వేలాది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖతో పాటు వివిధ సంక్షేమ శాఖల నుండి వచ్చే ఆర్డర్లు నిలిపివేయడంతో కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పనులు లేక కార్మికులు తీవ్ర కష్టాలు పడుతున్న సమయంలో ప్రభుత్వ ఆర్డర్లు నిలిపివేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే టెండర్లను రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థ టెస్కో ద్వారానే యూనిఫాంలు, దుప్పట్ల తయారీ పనులు చేపట్టేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా నాయకులు గద్దం దశరథ, వాలుగొండ మధు, చెరుకు లక్ష్మీనారాయణ, చెరుపల్లి బిక్షం, జెల్లా దేవదానం, అలుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి):**
సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. గోదాములో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతినెలా నిర్దిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా గోదాములోని భద్రతా ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.
తనిఖీలో భాగంగా సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించిన కలెక్టర్, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. అన్ని కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, ఎటువంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు.గోదాం పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఎవరినీ గోదాములోకి అనుమతించకూడదని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. గోదాం తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60.**
**ప్రజావాణి కార్యక్రమానికి 32.**
**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.**
**ములుగు, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :**
గిరివాణి, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, డి డి జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై అవగాహన ర్యాలి




**జనగాం, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) :**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో ఆహార నిర్వాహకులకు (వంటవాళ్లు, పాఠశాల/వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది) ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఆహార భద్రతా అంశాలపై వివరణ**
ఈ సందర్భంగా ఆహార పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, సరైన ఆహార నిర్వహణ విధానాలు, ఆహారంలో కలిగే ప్రమాదాల గురించి, ముఖ్యంగా రసాయన, జీవ సంబంధ హానికర అంశాలుఎలాఆహారాన్ని ప్రభావితం చేస్తాయోట్రైనర్తెలియజేశారు. ఆహారం కలుషితత ఎలా జరుగుతుందో,దానిని నివారించే మార్గాలను సూచించారు.

**ఆహార భద్రతా చర్యలు – పాటించాల్సిన నియమాలు**
ఆహారాన్ని తయారు చేసే వారు పరిశుభ్రత పాటించాలని, చేతులుశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు. ఆప్రాన్,హెడ్క్యాప్, మాస్క్ వంటివాటిని ధరించడం ఎంతో అవసరమనితెలిపారు.వంటచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని, వాడే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు.

**ఆహార నిర్వహణలో జాగ్రత్తలు**
ఆహార పదార్థాలను సరిగ్గా నిల్వ చేయడం, వేడి, చల్లని పదార్థాలను వేర్వేరుగా ఉంచడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఆహారాన్ని సరిగ్గా వండడం, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, ఏబీసీడీఓ రవీందర్, ట్రైనర్ వేణుగోపాల కృష్ణ, కుక్ లు, వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06 (వుదయం జిల్లా ప్రతినిధి):**
చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రైతులను సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ మరియు మెగా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అవసరమైన గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు.
గ్రామ సభల్లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూ సేకరణను దశలవారీగా అమలు చేయాలని, ప్రాధాన్యత క్రమంలో సంబంధిత ప్రాంతాల్లో భూములను సేకరించాలని సూచించారు.ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉన్న కాలువలు మరియు ఇతర అవసరాల కోసం భూములు సేకరించబడుతున్నట్లు ఆయన తెలిపారు. సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈసమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి,ఇరిగేషన్, రెవెన్యూ, మెగా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

**బిజెపి మండల అధ్యక్షుడు రాదారపు అశోక్.**
**ఖానాపురం, ఏప్రిల్ ల్ 6 (వుదయం ప్రతినిధి):**
భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భవ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి క్రింది బస్టాండ్ ఆవరణలోని ఘనంగా నిర్వహించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాలలోని బిజెపి బాధ్యులు ఘనంగా జండాలను ఆవిష్కరించి అనంతరం మండల కేంద్రంలోని క్రింది బస్టాండ్ ఆవరణలోని బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి చెందాలంటే ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని కార్యకర్తలకు తెలిపారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**రసాయన ఎరువుల వినియోగంతో దెబ్బతింటున్న భూసారం**
**అంతర్ పంటల సాగుతో అదనపు ఆదాయం పొందాలి**
**తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**సంగారెడ్డి, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వలంటీర్లుగా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లాలోని పటాన్‌చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వలంటీర్‌గా శిక్షణ అందిస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు . ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ, వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటలమార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు. రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు, టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**నేటి నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించాలి**
**వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి**
**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగాహన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్ లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరి కాదన్నారు. సెన్సస్ పై ఆయా మండలాల సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు.

## దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన "ప్రజావాణి" కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ పథకాలు, ఉపాధి అంశాలపై 120 వినతులు అందాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డిఓ మంగీ లాల్, జడ్ పి సి ఇ ఓ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖ ల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ఈవీఎం గోడౌన్‌ల పరిశీలన...**

సోమవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ దీపక్ తివారి , అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. కార్యక్రమములో ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

- వడదెబ్బ నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈసారి సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను సమృద్ధిగా నిల్వ ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలు, వసతి గృహాలలో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో 100–200 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చర్యలు చూసుకోవాలని పంచాయతీ సెక్రటరీలకు సూచనలు ఇవ్వాలని డీపీఓకు ఆదేశించారు. వడదెబ్బ నివారణపై "ఏం చేయాలి – ఏం చేయకూడదు" అనే అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని, అన్ని సబ్ సెంటర్ల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు సలహాలు అందించాలని సూచించారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ కార్మికులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పని ప్రదేశాలు, బస్టాండ్లు, పరిశ్రమల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా వడదెబ్బ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

**సమన్వయంతో కృషి చేయాలి...**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.




సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని, అందువల్ల ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 అర్జీలు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ – వాక్




**పోషకాహారం ఆరోగ్యానికి మంచిది**
**ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు దూరంగా ఉండాలి**
**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటూ, శరీరానికి వ్యాయామం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజానికి నాంది పలకాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద "ఈట్ రైట్ – వాక్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ వాక్ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. "ఈట్ రైట్ – ఫైట్ డిసీజ్" నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, విద్య, అటవీ, పోలీస్, క్రీడలు, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్, జిల్లా పరిషత్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్లేకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. రాందాస్ చౌరస్తాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ హెల్త్ వీక్ కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి వారం రోజులపాటు హెల్త్ వీక్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొంటూ, పోషకాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితం గడపాలని తెలిపారు. శరీరానికి ప్రోటీన్లు, ఫైబర్ ఉన్న ఆహారం అవసరమని, కార్బోహైడ్రేట్లు మితంగా తీసుకోవాలని సూచించారు.
ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వర్కర్లను సత్కరించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవం, ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై రెడ్ రన్, ఏప్రిల్ 10న హోమియోపతి – ఆయుష్ దినోత్సవం, ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీసీహెచ్ డాక్టర్ శివదయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ, డీఈఓ విజయ, బిడబ్ల్యూఓ హేమభార్గవి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్‌రావు, క్రీడాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పక్కాగా అమలు చేయాలి...**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను అధికారులు పక్కాగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక హత్య కేసు ఛేదన

- నిందితుడు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట, ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) :** నారాయణపేట మండల పరిధిలో మార్చి 31న ఐదేళ్ల బాలిక అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై, బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 58/2026 యూఎస్ 137(2), 103(1), 65(2), 303(2) బి ఎన్ ఎస్ సెక్షన్ 3 ఆర్ డబ్ల్యూ 4 పోక్సో యాక్ట్, 2012 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపగా, పోస్టుమార్టం నివేదికలో బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసినట్లు ఎస్పీ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎస్‌డీపీఓ నల్లపు లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్ పర్యవేక్షణలో 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ సమాచారంతో విస్తృతంగా దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. దర్యాప్తులో భాగంగా అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్క చిన్న నరసింహులును అదుపులోకి తీసుకుని విచారించగా, తానే చేసినట్లు అంగీకరించాడని ఆయన వెల్లడించాడు. కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, నిందితుడిపై 2014 సంవత్సరంలో క్రైమ్ నెం. 199/2014 కింద నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో అత్యాచారం ప్రయత్నం కేసు నమోదైనట్లు వెల్లడైంది. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా..




రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించి వారికి రివార్డ్ ప్రకటించారు. కేసు ఛేదనలో పాల్గొన్న అధికారులు ఎస్‌డీపీఓ నల్లపు లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ ఏ. మహేష్, సీఐ నారాయణపేట శివ శంకర్, సీఐ మక్తల్, రామ్ లాల్ , నారాయణపేట టౌన్ ఎస్ఐ ఎ. వెంకటేశ్వర్లు, డబ్ల్యూఎస్ఐ గాయత్రి, ఎస్ఐ రూరల్ ఎస్. సతీష్ కుమార్‌రెడ్డి తదితరం మండలాలలోని పోలీసులను ఎస్పీ అభినందించారు.

## జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలి

- పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
- పండ్లను ఉప్పు నీటితో కడిగి తినాలి
- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే"
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, ఏప్రిల్ 6 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే" కార్యక్రమం నిర్వహించారు. "ఈట్ రైట్" నినాదంతో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని రుచి చూశారు. అనం తరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారం ఆరోగ్య అం శంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మందులను వైద్యుల సలహా మేరకే వాడాలని, వయస్సుకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రకృతికి దగ్గరగా ఉండే ఆహార అలవాట్లు అలవర్చుకోవాలని, స్థానికంగా లభించే తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని చెప్పారు. హెల్త్ వీక్ సందర్భంగా మితాహారం, పౌష్టికాహారం, యోగ, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధన్‌రాజ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 50% మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రతి మహిళ హీమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని, ఇంటి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాల్లో జరిగే ప్రత్యేక వైద్య పరీక్షలను వినియోగించుకోవాలని అన్నారు. డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. అధిక ఉప్పు, నూనె, చక్కెర వినియోగం వల్ల ఊబకాయం, గుండెజబ్బులు, మధుమేహం వంటి వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. కిషోర బాలికలు భవిష్యత్తు మహిళలు కాబట్టి, ఈ వయస్సులో సరైన పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని జిల్లా సంక్షేమ అధికారి శారద తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా "ఈట్ రైట్" కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, వైద్య సిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ, ఎంబిబిఎస్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ..**

జిల్లాలోని అన్ని గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ వసతి గృహాలలో వంట గదులను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆమె రంగదాంపల్లిలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వసతులను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ పాఠశాలలోని వంట గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించిన ఆమె, వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ, విద్యార్థుల ఆరోగ్యానికి ఎటువంటి ముప్పు కలగకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్‌పై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**




**మహబూబ్ నగర్, ఏప్రిల్ 6(వుదయం ప్రతినిధి) :** ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున.. వడదెబ్బ గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలని, తప్పని పరిస్థితులలో బయటికి వెళ్ళవలసి వస్తే సరియైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ద్రవ పదార్థాలు, ఓఆర్ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు గర్భిణులు, వయో వృద్ధులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని,, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పని చేసే స్థలంలో తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.
అలాగే ఐ.సి.డి.ఎస్ ఇతర శాఖల్లో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్‌ని సంప్రదించాలని సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను వైద్య సదుపాయాలను ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి పైపుల లీకేజీలు నివారించి, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం తప్పనిసరి అని తెలిపారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ మాట్లాడుతూ.. ఎండ వేడి వల్ల అధిక చమటలు రావడం, డీహైడ్రేషన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం తీవ్రమైన ఎండ, వడ దెబ్బ పై ప్రజారోగ్య సూచనలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, జెడ్.పి. సి.ఈ.ఓ ఇంచార్ డి.పి.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా వైద్య అధికారి డా.కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్నందున, వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కేజీబీవీ, గురుకుల విద్యాసంస్థలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆహార విషబాధ, వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైనప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు, మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని, వంట విధానం, పదార్థాల నాణ్యతపై వంట మనుషులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున, వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి, చెల్లింపులు సమయానికి చేస్తున్నందున, నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం పాటించాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా, ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సరైన ఆహారంతో చక్కటి ఆరోగ్యం

**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)** ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించు చున్నాము. అందులో భాగంగా ఈ రోజు ఫుడ్ సేఫ్టీ డే, నిర్వహించుకున్నాం అని అన్నారు. అలాగే ఈ రోజు ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ ల తనకి నిర్వహిస్తాం అని అన్నారు. సరైన ఆహారం ను , సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని అన్నారు. జంక్ ఫుడ్ మానెయ్యాలి, తక్కువ ఉప్పు, తక్కువ చక్కెర వాడాలి అన్నారు. ఆహారం లో ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి అన్నారు. వంటల్లో అధిక ఆయిల్ వాడకం అంటే ప్రమాదం అన్నారు. బయట ఫుడ్ కంటే ఇంటి ఆహారం మంచిది. ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయి అన్నారు. సరియైన ఆహారం తీసుకోవడం, రోజు 30 నిముషములు కనీస వ్యాయామం లేదా నడవడం చాలా మంచిది దీని వలన అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం, పోషకాహార లోపం, రక్త హీనత ల నుండి



కాపాడు కోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బోడ కుంట రామకృష్ణ, మీచాల సత్య నారాయణ, రేకులపల్లి శశాంక్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు, కొట్టె లక్ష్మయ్య, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, పి ఎచ్ సి రాఘవపూర్,పి ఎచ్ సి రాగినేడు, యు పి ఎచ్ సి పెద్దపల్లి ఎ ఎన్ ఎమ్ లు, ఆశలు, ఇతర వైద్య సిబ్బంది, కస్తూరిబా, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)** సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధీవే గారివర్ధంతి..స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగింది .ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి మాట్లాడుతూ.. జీవితాంతం కార్మిక వర్గ హక్కుల కోసం సామాజిక న్యాయ సాధన కోసం పోరాటం చేసిన వ్యక్తి బిటిరణధీవే అని అన్నారు .ఆయన ఆశయాల సాధన కోసం పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో సామాజిక న్యాయం కోసం సామాజిక అణచివేత పై పోరాడిన మహానుభావుల జయంతులు వర్ధంతిలు సందర్భంగా.. సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని కార్మికులందరూ ఈ క్యాంపెయిన్ ని జయప్రదం చేయాలని.. పిలుపునిచ్చారు.. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జ్యోతిరావు పూలే ,బాబాసాహెబ్ అంబేద్కర్ బిటిరణ దివే వంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని వారి ఆశయ సాధన కోసం పునరంకిత మౌదామని పిలుపు నిచ్చారు... ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ పెద్దపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటస్వామి, బొంకూరు సాగర్ మరియా, రాజేష్, అంజయ్య, దేవమ్మ,స్వామి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జన్నారం,ఏప్రిల్ 6(వుదయం విలేకరి)** జన్నారం మండల బీజేపీ అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.భారతదేశాన్ని అన్ని రంగాల్లో తీర్చుదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కిందని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. ఉప సర్పంచ్ అప్పాల జలపతి, కొంతం శంకరయ్య, రమేష్ గౌడ్,గోలి చందు,పిట్ట రాజారావు,శ్రీరాముల గంగాధర్, పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**నాగిరెడ్డిపేట్, వుదయం** మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో అంగోత్ జప్పి 9 వేలు,, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరుకాగా అట్టి చెక్కును లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసినట్లు గ్రామ ఉప సర్పంచ్ రామావత్ వాసురం తెలిపారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా లబ్ధిదారులు అంగోత్ జప్పి మాట్లాడుతూ...సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆపద సమయంలో అందజేయడం మరువలేనిదని,ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఉప సర్పంచ్ రామావత్ వాసురం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు కొర్ర వర్జా నాయక్, మాజీ సర్పంచ్ కొర్ర కేస్లీవాసురం, మాజీ సొసైటీ డైరెక్టర్ హన్మనాయక్, వార్డు సభ్యులు అంగోత్ రమేష్, చిన్య, అంగోత్ దుప్య, కోటి, రాజు, గన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షటిపేట కాంగ్రెస్ ఇంచార్జిగా ముజఫర్ అలీ ఖాన్

**జన్నారం, ఏప్రిల్ 6(వుదయం విలేకరి)** మంచిర్యాల జిల్లాలోని లక్షటిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జన్నారం మండలం కు చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముజఫర్ అలీఖాన్ ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షెట్టిపేట మండలం పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలను కలుపుకొని తన శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

### మహిళలు, చిన్నారుల


## రక్షణే పోలీసుల ధ్యేయం

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)** జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మహిళలు, యువతులు ఎటువంటి హింసకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు కృషి కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థినులు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీం ద్వారా 71 హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి, 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 6 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వచ్చిన ఫిర్యాదులలో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఒక కేసులో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలని సూచించారు. హింసకు గురైన వారు నేరుగా పోలీసులను సంప్రదించలేని పరిస్థితుల్లో షీ టీంను సంప్రదించాలని తెలిపారు.జిల్లాలో రెండు షీ టీంలు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్‌నగర్ డివిజన్ (8712670565) నంబర్లకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

### ధనుజయ్ కుమార్తె నిశ్చితార్థ

## వేడుకలో మనోహర్ రెడ్డి

**నాగిరెడ్డిపేట, వుదయం** హవేలీ ఘనపూర్ ఫంక్షన్ హాల్ లో బొల్లారం మాజీ సర్పంచ్ వీణ ధనుజయ్ కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా పరిషత్ సభ్యుల వేదిక ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సృజన భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి ఈ నిశ్చితార్థ వేడుకను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, గఫర్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## ఎమ్మెల్యేను కలిసిన డీఈవో లలిత

**కాగజ్ నగర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎల్ . లలిత సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ మారుమూల జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాధికారిని ఎల్. లలితకు సూచించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ,జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ శాంతి కుమార్, సి సి ఓం ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## బొల్లారం గ్రామంలో కబడ్డీ డ్రెస్ కోడ్ పంపిణీ

**నాగిరెడ్డిపేట్,వుదయం** మండలంలోని బొల్లారం గ్రామంలో బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాకారులకు డ్రెస్ కోడ్‌ను పంపిణీ చేశారు. యువత మత్తుకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉండడంతో పాటు మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మేదర్ సత్యం, కల్లంపేట సంతోష్, సీనియర్ క్రీడాకారులు చిట్టిబాబు, ఎ. బాబు, కె. కృష్ణ, బి. కుమార్, ఎన్. విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ మహిళలకు..

## మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం



**పెద్దపల్లి వుదయం ప్రతినిధి** ఈ రోజు పెద్దపల్లి లోని RSETI (Rural Self Employment Training Institute) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల కోసం మగ్గం వర్క్ శిక్షణ బ్యాచ్ ప్రారంభించబడింది. ఈ శిక్షణలో మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (DRDO) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి కైలాందిని గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనంగా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రవీందర్ గారు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వెంకట రమణ గారు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు సూచించారు. మగ్గం వర్క్ శిక్షణ ద్వారా మహిళలకు ఇంటి వద్ద నుండే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. RSETI పెద్దపల్లి డైరెక్టర్ శ్రీ పరిషా రాకేష్ గారు మాట్లాడుతూ, ఈ శిక్షణలో మగ్గం వర్క్‌తో పాటు EDP (Entrepreneurship Development Programme) క్లాసులు కూడా నిర్వహించబడతాయని, తద్వారా మహిళలు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన పూర్తి మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన

### జిల్లా ఎస్పీ నితిక పంత్



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్

**ఆసిఫాబాద్, ( వుదయం ప్రతినిధి ):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో లోకేశ్వర్ రావుతో అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అర్జిదారుల నుంచి వివిధ సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన బేతి సునంద తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చోర్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విజయ తన భర్త మరణించడంతో వితంతువు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన కమిటే శంకర్ తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.రెబ్బెన మండలం గోలేటి



గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్ తన వ్యవసాయ భూమి ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా ముంపుకు గురవుతున్నందున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తిర్యాని మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన లింగం పెళ్లి చిన్నమ్మ తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మన్నెంపల్లి అరుణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి సమర్పించారు. కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

## దాడిని ఖండించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్, వుదయం** కామారెడ్డి జిల్లా గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ హింసకు తావు ఉండకూడదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.అలాగే బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య, బి.సి సంఘం కార్యదర్శి సాయిబాబా మరియు ఇతర నాయకులు పాల్గొని ఈ ఘటనను ఖండించారు.



## నాటిరెడ్డిపేటలో బీజేపీ జెండా ఆవిష్కరణ



**నాగిరెడ్డిపేట్,వుదయం** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపీ జెండాను మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనేది ఎన్నో మహనీయుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు. ఏకాత్మక మానవతా సిద్ధాంతానికి కట్టుబడి, సమాజంలోని చివరి వ్యక్తికి (అంత్యోదయ) సంక్షేమ ఫలాలు అందించడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. అదే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు."నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్" అనే సిద్ధాంతంతో పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారి వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ ఆశయాలను సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని 32 బూత్‌లలో పార్టీ జెండాలను బూత్ అధ్యక్షులు ఆవిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమాన్లు, మాజీ ఎంపీటీసీ బోయిని బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి మేకల కిషన్, నాయకులు మీరాతాయి, గోపాల్, అంజయ్య, సిద్ధి రాములు, రాజు, యాదగిరి, రాములు, లవన్ కుమార్, లింగం, నాగరాజు గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ

**బెజ్జూర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో బెజ్జూర్ తాజా మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా తెలంగాణ జావిద్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ.. ఎండ వేడిమి నుండి ఆదుకునేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని 15 వార్డులో బీజేపీ జెండా ఎగురవేసిన బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ . ...ఏప్రిల్ 06 1980 లో భారతీయ జనతా పార్టీని స్థాపించిన మహనీయులు నేటికి 47 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పేంజర్ల రాకేష్ మాట్లాడుతూ. బీజేపీ కార్యకర్తల పార్టీ ప్రపంచంలో నే 14 కోట్లకు పై బడి కార్యకర్తలు ఉన్నపార్టీ బీజేపీ ఇది కుటుంబ పార్టీకాదు.. చిన్న స్థాయి కార్యకర్తనయినా ఉన్నత స్థాయికి చేర్చే పార్టీ బీజేపీ దేశంలో వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చిన ఒక చాయ్ వాలా ఈ రోజు దేశ ప్రధానమంత్రిగా ప్రపంచాన్ని శాశించే స్థాయిలో ఉన్న మన ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు.. మారుమూల గ్రామ ఆదివాసీ అయిన ద్రౌపది ముర్మ్ గారిని దేశ ప్రథమ పౌరురాలు ను చేసింది బీజేపీ గతంలో ఒక మైనారిటీ వ్యక్తి అయిన అబ్దుల్ కలామ్ గారిని మరియు దళిత ముద్దు బిడ్డ రాంనాద్ కొవింద్ గారలను రాష్ట్రపతులను చేసింది బీజేపీ పార్టీ ..మిగితా పార్టీల మాదిరి కుటుంబ పార్టీ కాదు.. దేశంలోని కొన్ని పార్టీలు కాంగ్రెస్ కు నెహ్రూ తర్వాత ఇందిరా తర్వాత రాజీవ్ గాంధీ తర్వాత సోనియాగాంధీ ఆ తర్వాత రాహుల్ ఇలా కుటుంబాల రాజ్యం ఏలేటివి తెలంగాణ కేసీఆర్ కేటీఆర్ కవిత హరీష్ రావు సంతోష్ రావు ఇలా కుటుంబాలకు చెందిన పార్టీలే ఒక్క బీజేపీ మాత్రమే కార్యకర్తల నిర్ణయాలపై సిద్ధాంతం పై నడిచే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. పోలసాని సంపత్ రావు ఈర్ల శంకర్ రాజాం



మహంత కృష్ణ కావేటి రాజగోపాల్ వెల్లంపల్లి శ్రీనివాస్ జపతి రాజేష్ ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్ బలమైన సురేందర్ కోశాధికారి సతీష్ కార్యదర్శి మధుకర్ జాపతి శ్రీనివాస్ దాసరి రాజు రాజశేఖర్ శ్రీనివాస్ సంజీవ్ ఆదర్శ్ రాజు సాయి మనోజ్ ఆకాష్ వంశీ సాగర్ సిద్ధూ పాల్గొన్నారు

# వుదయం సినిమా MOVIE TIME!

## 17న తెరచాప



అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటించగా రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, ఫిష్ వెంకట్, జబర్దస్త్ అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి, నాగ వంశీ, శ్రీనివాస్ నేస, చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. రాజు బొడసింగి ఎడిటింగ్ చేయగా జీవన్ జార్జ్ కోరియోగ్రఫీ చేశారు. ప్రమోషన్స్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సాంగ్స్, టీజర్, ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ కన్ఫామ్ అయ్యింది. ఏప్రిల్ 17వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది.



## లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ

### మామూలుగా వుండదు: అనిల్ రావిపూడి



వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో అలరిస్తున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, యోగి బాబు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన తెలుగు టీజర్ ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శ్రీ పద్మిని సినిమాస్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏప్రిల్ 10న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా దిల్ రాజు గారు ఇచ్చిన ఆఫర్ నాకు చాలా నచ్చింది. అయితే ప్రదీప్ హీరోగా ఆయన నిర్మాణంలో సినిమా చేస్తే నేను కచ్చితంగా చేస్తాను. ప్రస్తుతం అలాంటి ప్లాన్స్ లేవు, హ్యాపీగా డైరెక్షన్ చేసుకుంటున్నాం (నవ్వుతూ). ఈ సినిమా ప్రొడ్యూసర్ నయనతార గారు. మేము రీసెంట్ "శంకర్ వరప్రసాద్" సినిమా కోసం వర్క్ చేశాం. ఆమె చాలా హంబుల్ పర్సన్. విగ్నేష్ గారు నయన్ గారు చూపించిన ప్రేమ, ఆప్యాయత ఎప్పటికీ మర్చిపోలేను.ఈ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ అవుతోంది. విగ్నేష్ గారు ఈ సినిమా తెలుగు డబ్బింగ్ నాకు ప్రత్యేకంగా చూపించారు. డబ్బింగ్ గురించి మర్చిపోయి సినిమా ఎంజాయ్ చేశాను. సినిమా చాలా న్యూ ఏజ్ కంటెంట్‌తో ఉంది. 2040లో మనం టెక్నాలజీ మీద ఎంత డిపెండ్ అవుతామో చాలా ఇన్నోవేటివ్‌గా చూపించారు. ప్రదీప్ అద్భుతంగా నటించాడు. ఎస్.జె. సూర్య గారు మరో హైలైట్. ట్రైలర్‌లో చూపింది చాలా తక్కువే. థియేటర్స్‌లో సినిమా మామూలుగా వుండదు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. కృతి ఈ సినిమాలో ఎక్స్‌ట్రార్డినరీగా నటించింది. ప్రదీప్ అందరికీ నచ్చే హీరో. ఎందుకంటే అతను మనలో ఒకడిలా అనిపిస్తాడు. అతని నటన చాలా రియల్‌గా ఉంటుంది. అందుకే అతనికి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ వస్తున్నాయి. ఈ సినిమా కూడా అతని కెరీర్‌లో మరో పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను.

## ఆహాలో 4వ అధ్యాయంకు అద్భుతమైన స్పందన



రివేంజ్ డ్రామాగా తెరకెక్కిన 'అధర్మ కథైగళ్' చిత్రంలో వెట్రి, సాక్షి అగర్వాల్, అమ్ము అభిరామి, దివ్య దురైసామి, సునీల్ రెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం తమిళంలో విడుదలైనప్పుడు మంచి ప్రశంసలు అందుకుంది. కామరాజ్ వేల్ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు '4వ అధ్యాయం' అనే పేరుతో 'న్యాయానికి అతీతం' అనే పవర్ ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ 'ఆహా'లోకి వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌ను కామరాజ్ వేల్ స్వయంగా తన బిగ్ బ్యాంగ్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించారు.

'4వ అధ్యాయం' నాలుగు ఉత్కంఠభరితమైన కథలతో అల్లుకుని ఉంటుంది. ప్రతి కథ ప్రతీకారంలోని విభిన్న కోణాలను, దానికి కారణమయ్యే అంశాలు, దాని పర్యవసానాలు, అది మిగిల్చే మానసిక క్షోభను ఎంతో ఎమోషనల్‌గా చూపించారు. ప్రతీకారం తీర్చుకోవాలనే తపనతో రగిలిపోయే కథతో ఎంతో సంక్లిష్టమైన లేయర్లతో ఈ ఆంథాలజీ అందరినీ ఆకట్టుకుంటోంది. విభిన్నమైన పాత్రలు, కథనంతో కామరాజ్ వేల్ తీసిన ఈ చిత్రం థియేటర్లో, ఓటీటీలో ఆడియెన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంది.

## మే 8న ఎం4ఎం విడుదల

ఉత్కంఠభరిత హత్యా కథాంశంతో తెరకెక్కిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎం4ఎం చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు కాబోతోంది. అమెరికన్ నటి జో శర్మా, సాంబీత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం ఎం4ఎం పాన్ ఇండియా సినిమాగా ఐదు భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు మోహన్ వడ్లపట్ల స్వీయ నిర్మాణంలో మోహన్ మీడియా క్రియేషన్స్ బ్యానర్‌పై, మ్యాక్ విన్ గ్రూప్ యుఎస్ ఎ సహకారంతో రూపొందించారు.



## రాకాస 2 రోజుల్లో రూ.10:30 కోట్ల వసూళ్లే

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల 'రాకాస' చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ దూసుకెళ్తోంది. ఏపీ, తెలంగాణలో శ్రీలక్ష్మీ నరసింహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై విడుదలైన చిత్రాన్ని ఓవర్సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్ భారీ ఎత్తున రిలీజ్ అయ్యింది. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీతో 'రాకాస' సినిమాపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. రెండు రోజుల్లోనే సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.10.30 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టటం విశేషం. శుక్ర, శనివారాల్లో సినిమాకు వచ్చిన రెస్పాన్స్ ఆదివారానికి డబుల్ అయ్యింది. 24 గంటల్లోనే 60 వేలకు పైగా టికెట్స్ సేల్ కావటం సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్‌కు నిదర్శనమని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి.




## గాయపడ్డ సింహం నా పాత్ర గుర్తుండిపోతుంది



తరుణ్ భాస్కర్ 'గాయపడ్డ సింహం' నుంచి రెట్రో స్టైల్, & డార్క్ హ్యూమర్ తో బ్రూటల్ ధర్మగా జేడి చక్రవర్తి గ్లింప్స్ రిలీజ్తరుణ్ భాస్కర్ మోడరన్ ఎంటర్‌టైనర్ గాయపడ్డ సింహం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ను సృష్టిస్తోంది. కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ పతాకాలపై పవన్ సాదినేని సమర్పణలో కళ్యాణ చక్రవర్తి మంతిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్స్.

మేకర్స్ ఇప్పుడు మరొక కీలక పాత్ర.. జేడి చక్రవర్తి బ్రూటల్ ధర్మగా పరిచయం చేస్తూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. అతని పేరుకు తగినట్లుగా గ్లింప్స్ చిల్లింగ్, స్టైలిష్ గా వుంది. నల్లటి కళ్లజోడు, బంగారు గొలుసుతో అతని లుక్ హుందాగా, ఆకట్టుకునే రెట్రో గ్యాంగ్‌స్టర్ వైబ్‌ను కలిగిస్తోంది. సత్య లాజిస్టిక్స్ అనే కంపెనీతో ముడిపడి ఉన్న అక్రమ రవాణా, డ్రగ్స్, ఆయుధాలకు సంబంధించిన ధర్మ కార్యకలాపాలను ఈ గ్లింప్స్ సూచిస్తుంది. ఒక అనుచరుడి సుదీర్ఘ డైలాగ్ ని ధర్మ మధ్యలోనే ఆపి, 'ఆడి మోనో లాగ్ మొత్తం చెప్పే వరకూ వెయిట్ చేస్తారా.. ఏసేయండి' అని ధర్మ చెప్పడం డార్క్ హ్యూమర్ తో క్యారెక్టర్ ఇంటెన్సిటీని ప్రజెంట్ చేస్తోంది.

## 'డెకాయిట్' నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ పాన్‌ఇండియా యాక్షన్‌రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాటీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. డెకాయిట్ లో ఇందులో చేసిన సరస్వతి క్యారెక్టర్ చాలా డిఫికల్ట్. అయితే మేకర్స్ ఆ క్యారెక్టర్‌ను యాక్టర్‌కు సులభంగా అర్థమయ్యేలా తీర్చిదిద్దారు. ఒక యాక్టర్‌కు ఛాలెంజ్ ఉన్న క్యారెక్టర్ చేయడం ఎప్పుడూ ఆనందాన్ని ఇస్తుంది. సరస్వతి క్యారెక్టర్ చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది.

## డెకాయిట్ యాక్షన్ థ్రిల్ చేస్తుంది

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ పాన్‌ఇండియా యాక్షన్‌రొమాంటిక్ థ్రిల్లర్ 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ ,పాటలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. హిందీలో చాలా అద్భుతంగా ఉంది. హిందీలో మేము ఊహించిన దాని కంటే చాలా చక్కని రీచ్ ఉంది. ఫస్ట్ టైం భోజ్ పురి లో కూడా ప్రీమియర్ చేస్తారా అని అడిగారు. అది విన్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. పవన్ సింగ్ గారు ఇందులో చేయడం భోజ్ పురికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నా గత సినిమాల్లో ఒక బిగ్ ప్లాట్ఫామ్ చేరుకోవడానికి లవ్ స్టోరీ వుంటుంది. కథలో ఒక చిన్న భాగంగా ఉంటుంది. కానీ ఈ సినిమాలో లవ్ స్టోరీ నే మెయిన్ ప్లాట్ ఫామ్.ఈ మొత్తం సినిమాకి లవ్ స్టోరీయే కారణం. ఒక లవ్ స్టోరీ లో యాక్షన్ చూడ్డానికి వెళ్తే మీరు చాలా హ్యాపీగా ఫీల్ అవుతారు. ఒక యాక్షన్ సినిమాలో లవ్ చూడడానికి వెళ్తే మాత్రం డిసప్పాయింట్ అవుతారు. ఇందులో ఎమోషన్స్ అన్నీ కూడా ఆర్గానిక్ గా ఉంటాయి.




## రాకాస సమ్మర్ ఫన్‌టాస్టిక్ బ్లాక్ బస్టర్



జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల నిర్మించిన చిత్రం 'రాకాస'. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు సమ్మర్ ఫన్‌టాస్టిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌కి హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ .. "'రాకాస' టీంకి బిగ్ కంగ్రాట్స్. ఈ చిత్రాన్ని ఇంకా చూడని వాళ్లు వెంటనే చూడండి. నిహారిక చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్. ఓ మూవీని ఆడియెన్స్‌కి ఎంత వరకు రీచ్ చేయాలో, ఎలా ప్రమోషన్స్ చేయాలో అన్నీ చేశారు. ఐపీఎల్ సీజన్‌లోనూ 'రాకాస' కోసం ఆడియెన్స్ వస్తుండటం గొప్ప విషయం. కామెడీ ఉంటే జనాలు కచ్చితంగా థియేటర్‌కు వచ్చి సినిమాని చూస్తారు. నేను ఇంకా ఈ మూవీని చూడలేదు. కాకపోతే చాలా ఎపిసోడ్స్ చూశాను. అవి చూస్తేనే సంగీత్, గెటప్ శ్రీను, నయన్, వెన్నెల కిషోర్ గారి కామెడీ చూసి పగలబడి నవ్వేశాను. అనుదీప్ బీజీఎం, పాటలు బాగున్నాయి. ఓ అమ్మాయి (మానస శర్మ) డైరెక్టర్‌గా వచ్చి ఇంకో అమ్మాయి (నిహారిక) నిర్మాతగా నిలబడి.. బ్లాక్ బస్టర్ కొట్టారంటే హ్యాట్సాఫ్. వారిద్దరూ అలా ముందుకు వెళ్తూనే ఉండాలి. మానస శర్మ ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని కోరుకుంటున్నాను. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్ నాకు చాలా ఇష్టం. సంగీత్ ఇలానే కంటిన్యూగా విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. సమ్మర్‌లో రాబోతోన్న అన్ని చిత్రాల్ని ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

హీరో నాగ శౌర్య, రామ్ దేశినా (రమేష్) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రంతో మాస్ అవతార్ తో రాబోతున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించిన ఈ చిత్రం, సూపర్ హిట్ పాటలు , శౌర్యను మునుపెన్నడూ ఇంటెన్స్ గా చూపించిన పవర్‌ప్యాక్డ్ టీజర్ తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ నెల 17వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా మేకర్స్ ఈరోజు థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. నరేష్‌వీకే పాత్ర దేవుడిని ప్రార్థిస్తూ.. ప్రమాదకరమైన వ్యక్తుల అణచివేతలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తుంది. ఆ సమయంలో 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే రగ్గ్డ్, తన రూల్స్ తో జీవించే పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఎంట్రీ అదిరిపోతుంది. విలన్‌పై అతను ఎలా పోరాడుతాడు, అమాయకులని ఎలా కాపాడుతాడు అన్నదే కథలో ప్రధానాంశం.

## బ్యాడ్ బాయ్ కార్తీక్ ప్రేక్షకులకు నచ్చుతుంది





## శిఖండి టీజర్ లాంచ్



యువరాజ్ గౌడ, నిఖిల్, దీపక్ శెట్టి, ఖ్యాతి, నిఖిత స్వామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా శిఖండి. ఈ చిత్రాన్ని పోలా మూవీస్ బ్యానర్ పై పోలా ప్రవీణ్ కుమార్ నిర్మిస్తున్నారు. దర్శకుడు గురుమూర్తి.వి. రూపొందిస్తున్నారు. ఈ సినిమా వేసవి విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా శిఖండి సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. స్టోరీ రైటర్ సత్యదేవ్ మాట్లాడుతూ నాకు రీసెంట్ గా తెలుగు యంగ్ హీరోతో కన్నడ తెలుగు ప్రాజెక్ట్ ఓకే అయ్యింది. ఇప్పుడు ఈ ఈవెంట్ లో కన్నడ మూవీ టీమ్ ను కలుసుకోవడం హ్యాపీగా ఉంది. మహాభారతంలో శిఖండిది చాలా కీలక పాత్ర. భీష్మ పితామహుని అస్త్ర సన్యాసానికి కారణమైన పాత్ర శిఖండిది. ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ కారణజన్ములే. ప్రతి ఒక్కరి జన్మకు కారణం ఉంటుంది. అలాంటి శిఖండి పాత్ర స్ఫూర్తితో తెరకెక్కుతున్న ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

## ప్రొడక్షన్ నెం.1 అనౌన్స్ మెంట్

ప్రముఖ అడ్వకేట్ , రాజు వెడ్స్ రాంబాయి చిత్రానికి సమర్పకులుగా వ్యవహరించిన డా.నాగేశ్వరరావు పూజారి తన "సైన్మా స్టూడియోస్" బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 1 చిత్రాన్ని ఈ రోజు అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సక్సెస్ ఫుల్ దర్శక నిర్మాత వేణు ఊడుగుల సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు పీవీఎన్ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు నిర్మాత డా.నాగేశ్వర రావు పూజారి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ ఈ మూవీ అనౌన్స్ మెంట్ తో పాటు పోస్టర్, మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ఒక అమ్మాయి కంటిని, ఆ కంటిలో అన్నా చెల్లెలు సైకిల్ పై వెళ్తుండటం చూపించారు. ఈ ప్రకృతి మనకు ఇచ్చిన స్నేహితుడు మన సోదరుడు, కానీ ఆ బంధానికి మధ్యలో అహం అనే అడ్డుగోడలు మనమే నిర్మించుకున్నాం. అంటూ పోస్టర్ పై రాసిన క్యాప్షన్ ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ వెల్లడించనున్నారు.






Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.